# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
| prajakshetram.in |



రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 292 | హైదరాబాద్ | మంగళవారం | 08-04-2025 | పేజీలు: 08 | వెల 4/-


## పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ డ్యూటీ పెంపు

- రూ. 2 చొప్పున పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం
- రిటైల్ ధరల్లో ఎలాంటి పెరుగుదల ఉండదని వెల్లడి
- పెరిగిన ధరలు అర్ధరాత్రి నుంచే అమల్లోకి



02

## హెచ్ సీయూ భూ వివాదంపై హైకోర్టు విచారణ వాయిదా

ఈ నెల 24కి వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టు.




02

# తక్షణ డిమాండ్లను నెరవేర్చాలి

### లేకపోతే సమావేశానికి మేం రాం

### హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు

### సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ



**హైదరాబాద్ ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**

కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల సబ్ కమిటీ సోమవారం సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన భేటీ అయ్యింది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు మంత్రులు దుదిల్లా శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీ నివాస్ రెడ్డిలు హాజరయ్యారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డి, హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యాయ సంఘం ప్రతి నిధులు ప్రొఫెసర్ సౌమ్య దేచమ్మ సీసీ, ప్రొఫెసర్ శ్రీపర్ణ దాస్, ప్రొఫెసర్ భంగ్య భూక్య, పౌర సంఘాల ప్రతినిధు లు విస్సా కిరణ్‌కుమార్, వి. సంధ్య, కె. సజయ, ఇమ్రాన్ సిద్ధిఖీ, సీడబ్ల్యూఎస్ఇండియా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కమిటీతో హైదరాబాద్ విశ్వవిద్యా లయ ఉపాధ్యాయ సంఘం, పౌర సంఘాల ప్రతినిధులు సమావేశమై పలు డిమాండ్లను మంత్రుల కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. 'హెచ్ సీయూ క్యాంపస్ నుండి పోలీసు బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలి. నిషేధాజ్ఞ లను వెనక్కి తీసుకోవాలి. ఆందోళనలో పాల్గొన్న విద్యా ర్థులపై ఇటీవల నమోదు చేసిన అన్ని కేసులను ఉపసం హరించుకోవాలి. ఇప్పటికీ పోలీసు కస్టడీలో ఉన్న ఇద్దరు విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి. కేంద్ర సాధికార కమిటీ క్యాంపస్‌ను

మిగతా 2వ పేజీలో

## కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలలు కనడం మానండి..



02

పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు

11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి

## హెచ్ సీయూ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించండి

### పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం

**హైదరాబాద్ ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వి ద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పోలీసు అధికారుల ను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో Hcu టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్ తో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి చర్చల

మిగతా 2వ పేజీలో



02

## ఓ గుంట నక్క.. నన్ను బొచ్చు కుక్క అంటుంది


ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా పోరాడతా

కడియం శ్రీహరిపై పల్లా రాజేశ్వర్ రెడ్డి కామెంట్స్



02

## భద్రాద్రి రామయ్యకు పట్టాభిషేకం



02

కనులారా వీక్షించిన భక్త జనం

పట్టువస్త్రాలు సమర్పించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

మిథిలా మండపంలో మారుమోగిన రామనామ స్మరణ

మిన్నంటిన జైశ్రీరామ్ నినాదాలు..

పులకించిన భక్తజనం

ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం

అభినందించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

## నడిరోడ్డులో గర్భవతి భార్యపై బండరాయితో దాడి చేసిన భర్త

- హైదరాబాద్ లోని నేరేలింగంపల్లి ప్రాంతంలో దారుణ ఘటన
- సీసీటీవీలో ఘటన రికార్డ్
- భార్యపై బండరాయితో పదేపదే దాడి చేసిన భర్త.



02

## కొత్త ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం పూర్తి

తెలంగాణ రాష్ట్ర శాసనమండలిలో కొత్త ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం పూర్తి

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నేతృత్వంలో ప్రమాణ స్వీకారం.




02

## కేసీఆర్ రాములవారిని అవమానించారు..

నిరుపేద ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యంతో భోజనం చేసారు.

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాట్ కామెంట్స్





02

# పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ డ్యూటీ పెంపు

- **రూ. 2 చొప్పున పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం**
- **రిటైల్ ధరల్లో ఎలాంటి పెరుగుదల ఉండదని వెల్లడి**
- **పెరిగిన ధరలు అర్ధరాత్రి నుంచే అమల్లోకి**

**హైదరాబాద్ ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**

దేశవ్యాప్తంగా సోమవారం పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్ పై లీటరుకు రూ. 2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని పెంచింది. ఈ పెరిగిన ధరలు ఇవాళ అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే, పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలలో మాత్రం ఎటువంటి పెరుగుదల ఉండదని ప్రభుత్వం వెల్లడించింది. ఇక ఈ పెంపు అనేది ప్రభుత్వ ఖజానాకు అదనపు ఆదాయాన్ని చేకూరుస్తుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకం లీటరుకు రూ. 13కి పెరిగింది. డీజిల్‌పై లీటరుకు రూ. 10కి పెరిగింది. కాగా, ప్రపంచ చమురు ధరలలో కొనసాగుతున్న హెచ్చుతగ్గులు, ట్రంప్ ప్రతీకార సుంకాల మధ్య ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక ఇంధనంపై ఎక్సైజ్ సుంకం అనేది దేశంలోని వస్తువుల తయారీ లేదా ఉత్పత్తిపై కేంద్ర ప్రభుత్వం విధించే పరోక్ష పన్ను. అయితే పెట్రోల్, డీజిల్ ఉత్పత్తి లేదా దిగుమతి సమయంలో చమురు మార్కెటింగ్ కంపెనీల నుంచి ప్రభుత్వం కొంతమేర వసూలు చేస్తుంది. ఇది కేంద్రానికి ప్రధాన ఆదాయ వనరు కూడా.

# హెచ్ సీయూ భూ వివాదంపై హైకోర్టు విచారణ వాయిదా

**ఈ నెల 24కి వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టు.**

**హైదరాబాద్ ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో ఇటీవల కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా ఫేక్ వీడియోలు, తప్పుడు ఫోటోలను ప్రసారం చేస్తూ కావాలనే వివాదం సృష్టిస్తున్న దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఫేక్ ప్రచారంలో యూనివర్సిటీ భూములను అక్రమంగా ఆక్రమించారని, పర్యావరణాన్ని ధ్వంసం చేశారనీ, వన్యప్రాణులకు నష్టం వాటిల్లిందంటూ ఊహాగానాలు వ్యాప్తి చెయ్యడం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్‌గా స్పందిస్తూ, ఈ తప్పుడు ప్రచారంపై చట్టపరంగా కోర్టుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. దీనితో ఆ కేసు నేడు విచారణ చేపట్టారు.

ఇక హెచ్ సీయూ భూ వివాదం సంబంధించిన కేసుపై ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. తాజాగా ఈ వ్యవహారంపై హైకోర్టు విచారణను ఈ నెల 24కి వాయిదా వేసింది. డివిజన్ బెంచ్ వ్యాఖ్యానిస్తూ, ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నదని పేర్కొంది. అలాగే కోర్టుకు కౌంటర్, రిపోర్ట్‌ను ఈ నెల 24 లోగా సమర్పించాలని సంబంధిత అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ పరిణామాలతో హైదరాబాద్ యూనివర్సిటీ భూముల వివాదం మరింత కీలకంగా మారింది. సోషల్ మీడియా వేదికగా అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. విచారణ సందర్భంగా న్యాయపరమైన నివేదికలు, వాస్తవ ఆధారాలతో కూడిన వివరాలు కోర్టుకు సమర్పించనున్నారు.

# ఓ గుంట నక్క.. నన్ను బొచ్చు కుక్క అంటుంది

- **ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా పోరాడతా**
- **కడియం శ్రీహరిపై పల్లా రాజేశ్వర్ రెడ్డి కామెంట్స్**

**వరంగల్ ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ దయతో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓ గుంట నక్క.. తనను బొచ్చు కుక్క అని విమర్శిస్తోందని ఆయన అన్నారు. 'అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటా.. కానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంటనక్కను మాత్రం కాను' అంటూ పల్లా సెటైర్ వేశారు. బీఆర్ఎస్ రజతోత్సవాల నేపథ్యంలో సోమవారం జనగామలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తన మీద నమ్మకం ఉంచి తనను గెలిపించిన ప్రజలు, నాయకులను కాపాడుకునేందుకు కాపలా కుక్కలాగా తాను పనిచేస్తానని అన్నారు. అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడంలో, ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా పోరాడతానంటూ ఆయన తీవ్ర స్థాయిలో మండిపడుతూ కామెంట్స్ చేశారు

# కొత్త ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం పూర్తి

- **తెలంగాణ రాష్ట్ర శాసనమండలిలో కొత్త ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం పూర్తి**
- **శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నేతృత్వంలో ప్రమాణ స్వీకారం.**

**హైదరాబాద్ ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో కొద్దీ రోజుల క్రితం జరిగిన రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులు నేడు (సోమవారం) శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరపున మల్కా కొమురయ్య, అంజి రెడ్డి ఎమ్మెల్సీగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నుంచి ముఖ్య నాయకులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎం. లక్ష్మణ్, రఘునందన్ రావులు హాజరయ్యారు.

ఇక మరోవైపు, ఎమ్మెల్యే కోటా నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యంలు శాసన మండలికి నూతనంగా ఎన్నికయ్యారు. వీరికి కూడా గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తరపున మంత్రులు ధానికోట శ్రీధర్ బాబు, నక్కా ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే నల్గొండఖమ్మంవరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించి శాసన మండలిలో సభ్యుడిగా ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంతో శాసన మండలిలో రాజకీయ శక్తుల సమీకరణల్లో మార్పులు చోటుచేసుకుంటున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# దిల్ షుక్ నగర్ పేలుళ్ల కేసులో నేడే తీర్పు

- **దిల్ షుక్ నగర్ పేలుళ్ల కేసులో నేడే తీర్పు**

**హైదరాబాద్ ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్ షుక్ నగర్ పేలుళ్ల కేసులో నేడు హైకోర్టు కీలక తీర్పు ఇవ్వనుంది. 2013లో ఉగ్రవాదులు కుట్ర ప్రకారం దిల్ షుక్ నగర్ లో జంట పేలుళ్లు జరిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 18మంది చనిపోగా 130మంది గాయపడ్డారు. దీనిపై విచారణ జరిపిన ఎన్ఐఏ ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకడైన రియాజ్ బత్కల్, అతని సోదరుడు యాసిన్ బత్కల్ తోపాటు మరికొందరిని నిందితులుగా గుర్తించింది. ఈ క్రమంలో యాసిన్ తోపాటు మరో అయిదుగురిని అరెస్ట్ చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. కేసును విచారించిన కోర్టు యాసిన్ తోపాటు అసదుల్లా ఆక్తార్, వఖాస్, తెహసీన్ అక్తర్, ఎజాజ్ షేక్, సయ్యద్ మక్బుల్ లకు ఉరి శిక్ష విధించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ నిందితులు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై హైకోర్టు నేడు కీలక తీర్పు ఇవ్వనుంది. కాగా, ఈ కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇప్పటికీ పరారీలో ఉన్నాడు.

# భద్రాద్రి రామయ్యకు పట్టాభిషేకం


- **కనులారా వీక్షించిన భక్త జనం**
- **పట్టువస్త్రాలు సమర్పించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**
- **మిథిలా మండపంలో మారుమోగిన రామనామ స్మరణ**
- **మిన్నంటిన జైశ్రీరామ్ నినాదాలు.. పులకించిన భక్తజనం**
- **ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం**
- **అభినందించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**

**భద్రాచలం ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**

భద్రాచలంలోని మిథిలా ప్రాంగణంలో సోమవారం రామచంద్ర స్వామి పట్టాభిషేకం వైభవంగా జరిగింది. తొలుత రామాలయ భద్రుని మండపంలో అర్చక స్వాములు స్వామివారి పాదుకలకు అభిషేకం చేశారు. రాజ లాంఛనాలతో పవిత్ర పావన గౌతమీ నదీ తీరం నుంచి తీర్థములు తీసుకురాగా, భాజా భజంత్రీల సందడి, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటంతో సీతారామచంద్ర స్వామి వారికి తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత మిథిలా ప్రాంగణానికి తీసుకు వచ్చారు. శిల్పకళా శోభిత కల్యాణ మండపంపై స్వామి వారిని ప్రతిష్టింపజేశారు. విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు.

**రాజదండం, రాజముద్రిక అందజేత..**

రామయ్యకు పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణం ధరింపజేశారు. శ్రీరామ పట్టాభిషేక పారాయణం గావించారు. రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, ఆదర్వణ వేదం, విష్ణు పురాణం, భగవత్ శాస్త్రం తదితర పారాయణం చేశారు. పుష్కర నదీ జలాలతో మహాకుంభ ప్రాంతాన్ని తీర్థ సంప్రోక్షణ చేశారు. పుష్కర నదీ జలాలను తీసుకువచ్చి పవిత్ర స్నానం ఆచరింపజేశారు. 11శ్లోకాలను పటించి స్వామివారికి హారతిచ్చారు. అర్చక స్వాములు భక్తులతో పలు స్తోత్రాలను పఠింపజేశారు. శ్రీరామ నామ స్మరణలతో మిథిలా ప్రాంగణం ప్రతిధ్వనించింది. పట్టాభిషేకం అనంతరం భక్తులపై పుణ్య నదీ జలాలనుజల్లారు.



**పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్**

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మహోత్సవాన్ని ఆధ్యాంతం తిలకించారు. తొలుత రామాలయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీఓ రాహుల్, రామాలయం ఈవో రమాదేవి తదితరులు పట్టాభిషేకం వేడుకలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. వేడుకలు విజయవంతంలో కలెక్టర్, ఎస్పీ, రామాలయం ఈవో కీలక భూమిక పోషించారు. వారిని మంత్రి తుమ్మల ప్రత్యేకంగా అభినందించారు.

# హెచ్‌సీయూ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించండి

మొదటిపేజి తరువాయి

తదుపరి డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. జ్యూడిషియల్ రిమాండ్ లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల ఉపసంహరణ క్రమంలో ఎటువంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయవలసిందిగా న్యాయశాఖ అధికారులను ఆదేశించారు.

ఇటీవల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థులు ఆందోళనలకు దిగిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. Hcu, కంచె గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. HCU కంచె గచ్చిబౌలి సమస్యపై తెలంగాణ ప్రభుత్వం.. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు మంత్రులతో కమిటీ వేసింది.

# కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలలు కనడం మానండి

**హైదరాబాద్ ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**


పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. "కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి.. చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదు.

10వేల భూములను కేసీఆర్, కేటిఆర్ లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేస్తుండు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడు సార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడో సారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదు..

మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు సుకపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్లా.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోంది.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలలు కనడం మానండి..

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఒక కళ.. రాష్టం ఆర్థిక విధ్వంసం అయినా.. ఎన్ని కష్టాలు వచ్చిన.. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. ఇప్పుడు Hcu గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదు.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో___ వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుంది అని మాట్లాడుతున్నారు.. అమిత్షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్టాలలో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని" మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.

# తక్షణ డిమాండ్లను నెరవేర్చాలి



మొదటిపేజి తరువాయి

సందర్శించే ముందు 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిలో నష్టం అంచనా మరియు జీవవైవిధ్య సర్వే నిర్వహించడానికి నిపుణులైన అధ్యాపకులు, పరిశోధకులకు అనుమతి ఇవ్వాలి. పైన పేర్కొన్న తక్షణ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చక పోవడంతో విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సమావేశానికి హాజరుకాలేదు' అంటూ వారు కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మంత్రుల కమిటీ స్పందిస్తూ ఇలా పేర్కొంది. 'ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం, పేర్కొన్న 400 ఎకరాల భూమిని రక్షించడానికి పోలీసుల పహారా తప్పనిసరి. క్యాంపస్ లోని మిగిలిన ప్రాంతాల నుండి పోలీసులను ఉపసంహరించుకోవాలనే అంశం గురించి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కు ప్రభుత్వం నుంచి లేఖ రాస్తాం. విద్యార్థులు, వసతి గృహాల భద్రత గురించి వీసీ హామీ ఇచ్చిన తర్వాత, 400 ఎకరాల్లో మినహా, క్యాంపస్ నుండి పోలీసులను ఉపసంహరించుకుంటాం. విద్యార్థులపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలనే డిమాండ్‌కు సంబంధించి, హెచ్ సీయూ విద్యార్థులపై దాఖలైన కేసుల పట్ల సానుభూతితో కూడిన దృక్పథానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అంతే కాకుండా, సాధ్యమైనంత త్వరగా కేసుల ఉపసమహారణకు పోలీసు శాఖ మరియు న్యాయ శాఖతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని దృష్టిలో ఉంచుకుని, తదుపరి కోర్టు ఆదేశాలు జారీ చేసే వరకు అధ్యాపకులు, విద్యార్థులు సహా ఎవరిని 400 ఎకరాల్లో సర్వేకు అనుమతించలేము. విద్యార్థులు కోరిన విధంగా యూనివర్సిటీని సందర్శించడానికి కమిటీ అనుకూలంగా ఉంది, కానీ సుప్రీంకోర్టులో కేసు కొనసాగుతున్న దృష్ట్యా న్యాయపరమైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికిప్పుడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి మంత్రుల బృందం రాలేదు. అయితే ఈ విషయంపై విద్యార్థుల సూచనలు, సలహాలు వినడానికి మంత్రుల కమిటీ సిద్ధంగా ఉంది' అంటూ మంత్రుల కమిటీ పేర్కొంది.

# నడిరోడ్డులో గర్భవతి భార్యపై బండరాయితో దాడి చేసిన భర్త

- **హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి ప్రాంతంలో దారుణ ఘటన**
- **సీసీటీవీలో ఘటన రికార్డ్**
- **భార్యపై బండరాయితో పదేపదే దాడి చేసిన భర్త.**

**హైదరాబాద్ ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి ప్రాంతంలో మానవత్వాన్ని కలచివేసే దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. నడిరోడ్డుపై గర్భవతిగా ఉన్న భార్యను భర్తే బండరాయితో పలుమార్లు కొట్టి హత్యకు యత్నించిన ఘటన స్థానికులను ఒక్కసారిగా షాక్‌కు గురిచేసింది. ఈ ఘటన శేరిలింగంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే వికారాబాద్‌కు చెందిన ఎండీ బస్రత్ (32), షబానా పర్వీన్ (22) దంపతులు హఫీజ్‌పేట్ ఆదిత్యనగర్‌లో నివసిస్తున్నారు. ప్రస్తుతం షబానా రెండు నెలల గర్భిణి. మార్చి 29న ఆమె అస్వస్థతకు గురికావడంతో కొండాపూర్ రాఘవేంద్రకాలనీలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స అనంతరం ఏప్రిల్ 1న రాత్రి ఆమెను డిశ్చార్జ్ చేశారు.

అలా ఆసుపత్రి బయటకు వచ్చిన వెంటనే బస్రత్, షబానా మధ్య గొడవ మొదలైంది. ఈ వాగ్వాదం క్రమంగా పెరిగి రోడ్డుమీదే ఘర్షణగా మారింది. ఈ క్రమంలో కింద పడిన షబానాపై బస్రత్ మానవత్వం మరిచి బండరాయితో దాడి చేశాడు. ఏకంగా 10 నుంచి 12 సార్లు రాయితో తలపై, శరీరంపై మోదడంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఆ దాడిలో చనిపోయిందని భావించిన బస్రత్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దారుణ సంఘటనను గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దానితో గచ్చిబౌలి పోలీసులు గాయపడ్డ షబానాను తక్షణమే ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె నిమ్స్ ఆసుపత్రిలో కోమా పరిస్థితిలో చికిత్స పొందుతోంది. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించి నిందితుడు బస్రత్‌ను ఏప్రిల్ 3న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై మరింత విచారణ కొనసాగుతోంది. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది

# కేసీఆర్ రాములవారిని అవమానించారు..

- **నిరుపేద ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యంతో భోజనం చేసారు.**
- **చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాట్ కామెంట్స్**

**హైదరాబాద్ ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**


చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మీడియా వేదికగా మాట్లాడారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. నిన్న తెలంగాణ ప్రజలు రెండు అపురూప దృశ్యాలు చూశారని వ్యాఖ్యానించారు. భద్రాచలంలో సీతారాముల కళ్యాణం కన్నులపండువగా అత్యంత వైభవంగా జరిగిందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదా లో రేవంత్ రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారని తెలిపారు. గత పదేళ్లుగా ఈ దృశ్యం కోసం తెలంగాణ ప్రజలు, రామభక్తులు ఎదురు చూస్తున్నాట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ముఖ్యమంత్రి దంపతులు అత్యంత భక్తి , విశ్వాసాలతో రాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని.. దక్షిణ అయోధ్యగా పిలుచుకునే భద్రాచలాన్ని గత పదేళ్లలో కేసీఆర్ పూర్తిగా నిర్లక్ష్యం చేసాడని విస్మరించారు. కేసీఆర్ తన మనవడు హిమాన్షుతో పట్టు వస్త్రాలు పంపించి భద్రాచలం రాములవారిని అవమానించారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ చర్యలతో రామ భక్తులు ఎంతో మనోవేదనకు గురయ్యారని, కేసీఆర్ కు తెలంగాణ ప్రజలంటే లెక్క లేదు.. చివరకు దేవుళ్ల విషయంలో కూడా ఆయన తీరు అలాగే ఉందని అన్నారు. అలాగే కేసీఆర్ ఒక నియంత, ఆయన అహంకారపూరిత వైఖరిని ప్రజలు గమనించాలని.. మా ముఖ్యమంత్రి ప్రజా పాలనను, తెలంగాణ విశ్వాసాల పట్ల నిబద్ధతను ప్రజలు గమనించాలని ఆయన అన్నారు.

అలాగే తెలంగాణలో నిన్న మరో అపురూప దృశ్యాన్ని ప్రజలు చూశారన్నారు. సారపాకలో అత్యంత నిరుపేద ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యంతో భోజనం చేశారని.. ముఖ్యమంత్రిగా ఉండి అత్యంత సామాన్యుడిగా ఆ కుటుంబంతో కలిసి పోయి భోజనం చేసిన తీరును తెలంగాణ ప్రజలు ఎప్పటికి గుర్తు పెట్టుకుంటారని అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత చారిత్రాత్మక ఘటనగా ఆయన అభివర్ణించారు. పేదోడి కంచంలో సన్న బియ్యం బువ్వ ఉండాలన్న గొప్ప ఆశయంతో ముఖ్యమంత్రి ఈ స్కీం తీసుకువచ్చారని, తెలంగాణ లోని రేషన్ కార్డు దారులంతా సంతోషంతో రేషన్ షాపుల ముందు క్యూ కట్టి బియ్యం తీసుకుంటున్నారని తెలిపారు.

మార్పు అంటే ఇది.. ప్రజా పాలన, పేదల పాలన అంటే ఇది.. అని చెబుతూనే, పదేళ్లలో ప్రగతి భవన్ అనే గడీలో వెండి పళ్లెంలో పంక్ష భక్ష్య పరమాన్నం తిన్నారే తప్ప పేదల బువ్వ గురించి ఆలోచించలేదని అన్నారు. పేదలతో కూర్చుని తినడానికి కూడా ఏనాడు ఇష్టపడలేదని, ఇదే రేవంత్ రెడ్డికి, కేసీఆర్ కు ఉన్న తేడా ఇదే.. అంటూ పేర్కొన్నారు. సన్న బియ్యం ఇవ్వాలన్న ఆలోచన కూడా కేసీఆర్ పదేళ్లలో చేయలేదని, ప్రభుత్వం ఏం చేసినా రాద్ధాంతం చేసే కేటీఆర్, హరీష్ రావు సన్న బియ్యం పైన కిక్కురుమనడం లేదని అన్నారు. సన్న బియ్యం పథకం పైన బీఆర్ఎస్ నేతలు స్పందించాలని.. ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించాలని ఆయన అన్నారు.

అలాగే సన్న బియ్యం పైన బీఆర్ఎస్ మీడియాలో దుష్ప్రచారం మొదలు పెట్టారని, పేదోడి అన్నంలో మట్టి పోయాలని చూస్తే పాతర వేస్తాం జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేసారు. పేద ప్రజల బతుకులను అవమానిస్తున్నారని, సన్న బియ్యం పైన కుట్రలు చేస్తున్నారని.. అభినందించక పోయినా పర్వాలేదు.. అవమానిస్తే మాత్రం తాట తీస్తామంటూ గట్టిగానే హెచ్చరించారు. సన్న బియ్యం పైన బీజేపీ నాయకులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, మోడి సొంత రాష్ట్రం గుజరాత్ లో సన్న బియ్యం ఇస్తున్నారా..? బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా సన్న బియ్యం ఇస్తున్నారా..? అంటూ ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మైలురాయిలా నిలిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, 12 యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి ప్రభుత్వం గైడ్ లైన్స్ విడుదల చేయడాన్ని ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ పునర్నిర్మాణానికి మరో అడుగు వేసినట్లు అయిందని, యూనివర్సిటీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాసటగా నిలబడాలని ఆయన అన్నారు. పేదోడి విద్యకు కేసీఆర్ యముడిలా నిలిచాడని, గత ప్రభుత్వం యూనివర్సిటీ జీతాలకు చేతులు చాపేలా చేసిందిని ఆయన హాట్ కామెంట్స్ చేసారు.





# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీ మహమ్మాయిదేవి ఆలయం..!

- నేటి నుంచి ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా వేడుకలు
- ప్రతిరోజు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, నిత్య అన్నదాన కార్యక్రమాలు
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి
- దేవాలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు దేవరకొండ కృష్ణమాచార్యులు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):** ఈనెల 8 నుంచి 12 వరకు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే శ్రీశ్రీశ్రీ మహమ్మాయిదేవి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామంలో గల రాజీవ్ రహదారికి అతి సమీపంలో హుస్సేమియా వాగు తీరాన వెలసిన శ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి ఆది పరాశక్తియైన శ్రీశ్రీశ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవములు అత్యంత వైభవంగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు దేవరకొండ కృష్ణమాచార్యులు తెలిపారు. శ్రీ మహమ్మాయిదేవి స్వయంభువుగా వెలిసిన దేవాలయాల్లో భారతదేశంలో ఉన్న పురాతన దేవాలయంలో ఇది రెండవది. ఒకటి ముంబై పట్టణంలోనూ మరియు రెండవది చిన్నకల్వల గ్రామంలోనూ కలదు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు కమణీయంగా, కన్నుల పండుగగా జరిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని సూచించారు. అలాగే ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల్లో అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని మాట్లాడారు. ఈ ఐదు రోజుల పాటు ప్రతినిత్యం పురోహితులు, వేద పండితుల మంత్రోచ్చరణములతో కూడిన ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. అలాగే ఉమామహేశ్వర స్వాముల కళ్యాణం మరియు హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపబడతాయని తెలిపారు. ప్రతి సంవత్సరం చైత్రమాసంలో జరిగే బ్రహ్మోత్సవాలకు తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, వాహనాల పార్కింగ్ కోసం మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని దేవాలయ వ్యవస్థాపకులు, ఆలయ నిర్మానితులు, ఆలయ నిర్వాహకులు తెలిపారు.



## శ్రీసీతారామచంద్రస్వామిపట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**జమ్మికుంట,ఏప్రిల్ 07 (ప్రజాక్షేత్రం):** కరీంనగర్ జిల్లా, ఇల్లందకుంట మండలంలో అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో జరిగిన పట్టాభిషేకోత్సవం కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారుభక్తుల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, మంత్రి బండి సంజయ్ పాల్గొనడం భక్తుల్లో ఉత్సాహాన్ని నింపింది.ఆలయ పరిసరాలు మంగళ వాయిద్యాలతో మార్మోగాయిఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తులు,స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టాభిషేకోత్సవం అనంతరం బండి సంజయ్ ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో చర్చించినట్లు సమాచారం.

## రైల్వేస్టేషన్ వద్ద యువతిపై కీచకుల అఘాయిత్యం...

**మేడ్చల్, ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):** ఆడపిల్లలకు ఎక్కడా రక్షణ లేకుండా పోతోంది. అమ్మాయి రోడ్డుపైకి వచ్చిందంటే చాలు ఎవరు ఎక్కడి నుంచి అఘాయిత్యానికి పాల్పడతారో అనే ఆందోళనలు తల్లిదండ్రుల్లో ఉంటున్నాయి. అమ్మాయిల రక్షణ కోసం పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఎక్కడో చోట దారుణాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణ ఘటన చోటు చేసుకుంది. యువతిపై దుండగులు అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన మేడ్చల్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. కానీ యువతి మాత్రం భయపడిపోకుండా తనను తాను రక్షించుకునేందుకు కీచకులతో పోరాడింది. ఇటీవల ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచార ఘటన మరువక ముందు మేడ్చల్ రైల్వేస్టేషన్ సమీపంలో అలాంటి ఘటనే చోటు చేసుకుంది. ఓ యువతిపై దుండగులు అత్యాచారానికి యత్నించారు. అయితే యువతి ప్రతిఘటించడంతో అక్కడ నుంచి వారు పరుగులు తీశారు. మేడ్చల్ రైల్వే స్టేషన్ పరిధిలో ఓ యువతి ఒంటరిగా వెళ్తుండుగా ఆమెను అడ్డుకున్నారు కీచకులు. యువతిను బలవంతం చేసేందుకు ప్రయత్నించారు. అయితే యువతి కూడా ఎక్కడా తగ్గకుండా వారితో ధైర్యంగా పోరాడింది. కామాంధుల నుంచి తనను తాను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఒక్కసారిగా దుండగులు మీదకు రావడంతో వారిని అడ్డుకునేందుకు అక్కడే ఉన్న రాళ్లతో దాడి చేసి తప్పించునేందుకు ప్రయత్నించింది. అయినప్పటికీ వారు వెంటపడటంతో తీవ్రస్థాయిలో ప్రతిఘటించింది యువతి. చివరకు ఆ దుండగుల భారి నుంచి ఎలాగోలా తప్పించుకుని వెంటనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. పీఎస్‌లో దుండుగులు ఏ విధంగా ఇబ్బందులకు గురిచేశారు.. తాను ఎలా తప్పించుకుందో పోలీసులకు వివరించింది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ ఘటన మేడ్చల్ రైల్వేస్టేషన్ పరిధిలో జరగడంతో ఈ కేసును రైల్వే పోలీసులకు ట్రాన్స్‌ఫర్ చేశారు మేడ్చల్ పోలీసులు. ఈ మధ్య కాలంలో రైల్వేస్టేషన్ సమీప ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయంటూ పలు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది గంజాయి తీసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గంజాయి మత్తులో ప్రయాణికుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న ఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి నేపథ్యంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో భద్రత పెంచాలంటూ పలు డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడు తాజాగా మేడ్చల్‌లో జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి జీఆర్పీ పోలీసులకు బదిలీ చేయగా.. వారు కేసును విచారణ జరుపుతున్నారు. కీచకులతో ప్రతిఘటిస్తున్న సమయంలో యువతికి కూడా కొంత మేర గాయాలు అవడంతో ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



## 7 అడుగుల కండక్టర్‌కు సీఎం రేవంత్ ఆఫర్!

**వీసీ సజ్జనార్‌కు మంత్రి పొన్నం సూచనలు**

**హైదరాబాద్ ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):** తన ఎత్తు కారణంగా విధుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆర్టీసీ బస్ కండక్టర్‌గా పని చేస్తున్న అమీన్ అహ్మద్ అన్సారీ గురించి సమాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన విషయం తెలిసిందే. అతని పరిస్థితి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి అతనికి ఎక్స్ వేదికగా ఓ ఆఫర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు అతనికి ఆర్టీసీలో సరైన ఉద్యోగం ఇవ్వాలని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ, వీసీ సజ్జనార్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ ఎక్స్‌లో ట్యాగ్ చేశారు. మంత్రి ట్వీట్ చేయడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే స్పందించి అవకాశం కల్పించిన మంత్రికి, సీఎం రేవంత్ రెడ్డికి నెటిజన్లు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఎత్తు 7 అడుగుల ఎత్తు ఉన్న అమీన్ అహ్మద్ అన్సారీ మెహదీపట్నం డిపోలో ఆర్టీసీ బస్ కండక్టర్‌గా పని చేస్తున్నారు. బస్సులో 6.4 అడుగుల ఎత్తే ఉండటంతో ఉద్యోగం చేయడంలో ఇబ్బంది ఏర్పడిందని ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయింది. అతడు ఏడడుగుల పొడవు ఉండటంతో విధులు నిర్వర్తించడం సవాల్ గా మారింది. బస్సుల్లో రోజూ సగటున ఐదు ట్రిప్పుల్లో పది గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోంది. తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుండటంతో మెడ, వెన్ను నొప్పి, నిద్రలేమితో ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోందని అన్సారీ వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అతడికి ఆర్టీసీలోనే వేరొక ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సూచించారు. దీంతో అతని పరిస్థితి అధికారుల దృష్టికి వచ్చింది.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**ఏలూరు జిల్లా ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**

ఏజెన్సీ శెట్టిబలిజ యువజన సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి బుట్టాయిగూడెం మండల కేంద్రంలో చలివేంద్రాన్ని శాసనసభ్యులు చిర్రి బాలరాజు, కరాటం సాయి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎండ తీవ్రత పెరిగిన దానిపట్ల అప్రమత్తమై శెట్టి బలిజ యోజన సంఘం వారు ఈ కార్యక్రమం చేయడం చాలా సంతోషదాయకం, మేము కూడా ప్రతి మండలాలలో ఈ చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎస్సై, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పాదము కృష్ణ, మండల జనసేన నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, శెట్టిబలిజ యువజన సంఘం, ఆటో యూనియన్ వారు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ సుధీర్ రావు

**చివ్వెంల,ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**

పీ ఏ సిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ సుధీర్ రావు అన్నారు.సోమవారం మండల కేంద్రంతో పాటు,పిల్లల జగ్గు తండా,చందుపట్ల, తిరుమలగిరి,కాసింపేట లో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్,మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ సీఈఓ శ్రీనివాసు, నాయకులు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో నెరవేరిన ఇందిరమ్మ ఇండ్ల కళ

- ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల్లో ఆనందం
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి...

**ఖానాపూర్,ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):** ఖానాపురం మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెందకూడదని సూచించారు. ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు,బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్,ఆర్డీఓ ఉమారాణి,డీఈ హౌసింగ్ విష్ణువర్ధన్ రెడ్డి, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధుల,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ

**లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే దొంతి...**


**నర్సంపేట,ఏప్రిల్ 07 (ప్రజాక్షేత్రం):** నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో ఖానాపురం మండల కేంద్రానికి చెందిన ముస్తఫా ఇంట్లోలో ఏర్పాటు చేసిన భోజనం ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తిన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డిఓ ఉమారాణి, తాసిల్దార్,అధికారులు, తోపాటు గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు. సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు,ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని,ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## పలు గ్రామాల్లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్

**చివ్వెంల,ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వట్టి ఖమ్మం పహాడ్,రోల బండ తండ, వాల్యాతండ,బద్యా తండ, అక్కల దేవి గూడెం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులు నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఏ గ్రేడ్ మద్దతు ధర 2320,బి గ్రేడ్ మద్దతు ధర 2300 లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన ధాన్యాన్ని, శుభ్రపరచిన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. వేసవికాలం ఉన్నందున వడగాల్పులు అకాల వర్షం పడే అవకాశాలు ఉండడంతో రైతులు టార్ పేలును పట్టాలను అందుబాటులో ఉంచుకొని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు,ఏ పి ఎం సైదయ్యా,ఆర్ ఐ శ్రీనివాస్,నాయకులు వాసుదేవరావు,వెంకన్న, భాషా, సోమని,మహేష్,శ్రీను, కేంద్రం నిర్వాహకులు,వివో ఏ లు తదితరులు పాల్గొన్నారు.




ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
08.04.2025
మంగళవారం | హైదరాబాద్

# పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి

**నాంపల్లి చంద్రమౌళి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు**

**నాంపల్లి,ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాండ్ ఏర్పాటు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు నాంపల్లి ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతు ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే వరకు చాకిరిలోని బ్రతుకుతూ చాలీచాలని వేతనాలతో అర్ధ అకలితో కార్మికులు పనిచేస్తున్నారని,నెల నెలకు వేతనాలు రాకుండా పెండింగ్లో వేతనాలు ఉండడం వల్ల ఇల్లు గడవని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని ,కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వ్యాఖరిని వీడాలని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం కై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని,వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని, ప్రతి కార్మికుల కి ప్రమాద బీమా ఈ.ఎస్.ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలని ఇందిరమ్మ ఇండ్లు జిపి కార్మికులకు వర్తింపచేయాలని అన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష కార్యదర్శులు పల్లెటి హరికృష్ణ,నాగిళ్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు అబ్బనబోయిన వెంకటయ్య,సహాయ కార్యదర్శి గణేష్,మరియమ్మ, అరుణ,ఉషయ్య,లక్ష్మయ్య, సభ్యులు అబ్బరలీ జువికిలాల్,బాల్కోటి అంజయ్య,సాయిలు,సైదమ్మ సులోచన ఈరమ్మ,చంద్రయ్య సాయమ్మ,రాములు,రవి తేజ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: సిఐటియు

**మునుగోడు,ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**
చండూరు మండలంలో ఈనెల 19 న నిరవధిక సమ్మె గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు ) మండల కార్యదర్శి నాంపల్లి శంకర్ అన్నారు.సోమవారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి,యాదగిరికి సమ్మె వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పంచాయతీ సిబ్బందికి సమయానికి వేతనాలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.జీవో నెంబర్ 51ను సమరించాలని,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్,బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆన్లైన్లో నమోదు కానీ కార్మికుల పేర్లను నమోదు చేయాలని, గ్రామపంచాయతీ అవసరాల ప్రాతిపాదికనపంచాయతీ సిబ్బందిని పెంచాలని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు.అనారోగ్యంగా కార్మికుడు చనిపోతే వారి కుటుంబంలో ఉద్యోగం కల్పించాలని,మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు పదివేలు కాకుండా రూ.20 వేలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి గ్రామపంచాయతీ కార్మికునికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆయన అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలని ఆయన అన్నారు.ఈనెల 19 దాకా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించని ఎడల ఆ రోజు నుండి ఎప్పుడైనా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిక్షమయ్య, మల్లయ్య,సైదులు,నగేష్, రాములు,బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## ఐఐటి విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి

**వలిగొండ,ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక వలిగొండ మండలంలోని గాయత్రి స్కూల్ నందు ఐఐటి దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వలిగొండ మండల ఎంఈఓ భాస్కర్ మాట్లాడుతూ ఒకప్పుడు ఐఐటి అనేది పట్టణాలకు టౌన్ లకు మాత్రమే పరిమితమై చాలా వ్యయముతో కూడుకున్న చదువుగా ఉండేది.ఇప్పుడు దాన్ని మండల స్థాయికి తీసుకొచ్చిన ఘనత గాయత్రి పాఠశాలకు దక్కిందని కొనియాడారు.రానున్న రోజుల్లో పోటీ ప్రపంచానికి తట్టుకోని నిలబడేటట్లు విద్యార్థులకు ఐఐటి ఎంతో సహాయపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తౌటం నరహరి,వైస్ చైర్మన్ పనిమటి మురళీధర్ రెడ్డి,కరస్పాండెంట్ భీమిడి యాదిరెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ కొంతం బిక్షపతి,ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలకూర వెంకటేశం,ప్రిన్సిపాల్ అనురాధ ,ఐఐటి ఉపాధ్యాయులు ముత్యాల స్వామి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



## శ్రేయ ఫౌండేషన్ సేవలు వినియోగించుకోవాలి!

**విశాఖపట్నం,ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**
సిరిపురం చాంబర్ ఆఫ్ కామర్స్ హాల్ లో శ్రేయ ఫౌండేషన్ వారు ఆటిజం అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు.ఇందులో పిల్లలు వారి తల్లిదండ్రులు విశేషంగా హాజరయ్యారు. శ్రేయ ఫౌండేషన్ ప్రతినిధులు డా.ఉషాదేవి ,డా. గిరిధర్ శ్రీమతి ఇందిర ఈ విషయం గురించి వివరంగా అవగాహనను కలిగించారు. ఈ సదస్సుకు శ్రీమతి మాధవిలత అసిస్టెంట్ డైరెక్టర్.జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ శ్రీ సందీప్, ప్రాజెక్టు డైరెక్టర్ సుమ విజయనగరం,శ్రీ పైలా సన్నీ బాబు విశ్రాంత న్యాయమూర్తి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.శ్రేయ ఫౌండేషన్ వారి సేవలను కొనియాడుతూ వారు అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని అందరికి విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా శ్రేయ ఫౌండేషన్ సిబ్బంది హెచ్ఆర్, సెంటర్ ఇంచార్జ్ కె. సురేష్, ప్రత్యేక విద్యావేత్త కె.సుజాత, మనస్తత్వవేత్త కె.సంతోషి,ఫిజికల్ ఎడ్యుకేటర్ ఎం.భాగ్యలక్ష్మి,అసిస్టెంట్ టీచర్ కె.కుమారి తదితరులు పాల్గొన్నారు.




## ప్రముఖుల చేతులు మీదుగా ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న అరుణ్ భాస్కర్(హరి)

**విశాఖపట్నం,ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**
కళావేదిక కల్చరల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులకు ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి ఉత్తమ పురస్కారాలు అందజేశారు.ది ఇన్వెస్టిగేషన్ అసోసియేట్ ఎడిటర్ మరియు పలు ప్రముఖ ఎలక్ట్రానిక్ ఛానెల్స్,ప్రింట్ మీడియా పత్రికలలో పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ అరుణ్ భాస్కర్(హరి) ను ఉత్తమ జర్నలిస్ట్ అవార్డుతో విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, వినియోగదారుల సమస్యల పరిష్కార జడ్జి తనుజా రెడ్డి,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు,ప్రముఖ పారిశ్రామిక వేత్త కమల్ బైద్, కళావేదిక అధ్యక్షులు నండూరి రామకృష్ణ తదితర ప్రముఖులు సత్కరించి ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందజేశారు .ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు,సన్నిహితులు అరుణ్ భాస్కర్(హరి) కు అభినందనలు తెలిపారు.




## మెడికవర్ ఆసుపత్రి లో మిస్సో రోబోట్ ప్రారంభం

**అధునాతన టెక్నాలజీ రోబో సహాయం తో మోకాలి శస్త్ర చికిత్స**

**విశాఖపట్నం,ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**రోబోటిక్ విధానం ద్వారా మోకాళ్ళ సమస్యలను నయం చేసే మిస్సో ఆర్థోసర్జికల్ రోబోట్ ను నగరంలోని మెడికవర్ హాస్పిటల్ లో ప్రారంభించారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి.జి.వి.ఆర్.నాయుడు (గణబాబు) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ రోబోటిక్స్ వైద్య విధానం ద్వారా రోగులకు ఎంతో స్వాంతన చేకూరుతుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. డాక్టర్ ఏ. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు మోకాళ్ళ మార్పిడి ద్వారా వైద్య ప్రక్రియను కొనసాగిస్తున్నామని,తాజాగా ప్రారంభించిన రోబోటిక్ విధానం తో 24 గంటల్లోనే రోగి కోలుకుంటారని వివరించారు. మోకాళ్ళ మార్పిడి చేపట్టిన సందర్భంలో కొందరు భయపడతారని,నొప్పి అధికంగా ఉంటుందని, వృద్ధాప్యం లో ఎటువంటి సమస్యలు ఉంటా యోనని మానసికంగా కూడా కలత చెందుతారని అయితే రోబోటిక్ విధానం వలన అటువంటి కలత ఉండదని అన్నారు. డాక్టర్ గంగవరపు శ్రీధర్ మాట్లాడుతూ మోకాళ్ళ మార్పిడి నిర్వహించిన అనంతరం ఇతర సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ఐసియు లో ఉంచుతామని, రోబోటిక్ విధానం తో అలా కాకుండా త్వరితగతిన కోలుకోవచ్చన్నారు.డాక్టర్ యస్.ప్రవీణ్,మరియు డాక్టర్ యన్.వి.యస్.వినయ్ మాట్లాడుతూ రోబో ని ఉపయోగించడం వలన ఖచ్చితత్వం,తక్కువ రక్త స్రావం,త్వరితంగా కోలుకోవడం వంటి ప్రయోజనాలు వున్నాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ రీజనల్ హెడ్ పద్మజ, సెంటర్ హెడ్ అరుణ్ పాల్గొన్నారు.




## అభిశ్రీఫౌండేషన్ బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించిన చైర్మెన్ ఆవుల వెంకటేశ్వర్లు

**ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలి**

**జమ్మికుంట,ఏప్రిల్ 07 (ప్రజాక్షేత్రం):**జమ్మికుంట పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయాన్ని వికలాంగులకు,దివ్యాంగులకునిరుపేదవిద్యార్థులకు,వితంతులకుఆడుకోవడానికి, నిరుద్యోగులకుయువతకు అవకాశాల కల్పించడం కోసం వారికి అండగ ఉండడానికి గొప్ప లక్ష్యం తో అభిశ్రీ అభిశ్రీ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని ఫౌండర్ చైర్మెన్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ పంపు సమీపంలో బ్రాంచ్ కార్యాలయాన్ని సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అభి శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పటి నుండి సుమారు 4 వేల మంది వికలాంగులకు ,దివ్యాంగులకు సేకరించి ఉచిత భోజనం, వసతి కల్పించి విద్యతో పాటు కంప్యూటర్ శిక్షణ నేర్పించి ఎదరికో ఉద్యోగ అవకాశాల కల్పించి సమాజంలో తల ఎత్తుకొని తిరిగేలా తయారు చేశామన్నారుఅదే విధంగా అనేక సేవా కార్యక్రమాలు అభి శ్రీఫౌండేషన్ చేస్తుందన్నారు.ఈ ప్రాంతంలోని టీం లీడర్స్ మరింత సేవ చేయాలని గొప్ప సంకల్పం తో జమ్మికుంటలో తమ బ్రాంచ్ కార్యాలయం ప్రారంభించడం అభినందనీయం అని అన్నారు.అభిశ్రీఫౌండేషన్ కుటుంబసభ్యులను అందరినీ అభినందించారు.అనంతరం అర్హులైన టీం లీడర్స్ నీ శాలువాలతో ఘనంగా సత్కరించి మేమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టీమ్ లీడర్ పాషా, కో ఆర్డినేటర్ బైరీ సత్యం, డీకొండ రాజేందర్, మిరియాల్కార్ బాలాజి,ప్రభు పాటు సుమారు 50 మంది టీమ్ లీడర్స్ పాల్గొన్నారు.



## రెండవ విడత దళితబంధు నిధులు వెంటనే మంజూరు చేయాలనీ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, కలెక్టర్ కి వినతి పత్రం

- **దళితబంధు రెడవ విడత మంజూరు లో ప్రభుత్వం కాలయాపన**
- **దళితబంధు సాధన సమితి కమిటీ సభ్యులు**

**జమ్మికుంట,ఏప్రిల్ 07 (ప్రజాక్షేత్రం):**హుజురాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమనికి సుమారు 100 మంది లబ్ధిదారులు రెండవ విడత దళితబంధు నిధులు వెంటనే మంజూరు చేయాలనీ దరఖాస్తు ఇవ్వడం జరిగింది.దళితబంధు మంజూరు చేయాలనీ గత 13నెలలుగా సాధన సమితి ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నాం అయితే జనవరి 27వ తేదీన ఎస్సీ కార్పొరేషన్ నుండి రెండవా విడత దళితబంధు నిధులు మంజూరు చేయాలనీ ఆర్డర్ కాపీ వచ్చింది ఇప్పటికి రెండు నెలలు గడుస్తున్న దళితబంధు ఊసే ఎత్తడం లేదు ఇది ముమ్మాటికీ దళితులను మభ్యపెట్టాలని ప్రభుత్వం చేస్తున్న కుట్ర కొత్తగా యూనిట్ వెరిఫికేషన్ అని చెప్పి ఎంపీడీఓ లు గ్రామాలకు వెళ్లి అడపాదడపగా ఎంక్వయిరీ చేస్తున్నారు. అసలు ఇప్పుడు యూనిట్ వెరిఫికేషన్ ఎందుకు చేయాలి మాకు షాపులు ఉంటేనే కదా క్లస్టర్ ఆఫీసర్స్ ఓ ఎన్ ఎల్ ఐ ఎన్ ఈ చేసింది మళ్ళీ యూనిట్ వెరిఫికేషన్ అని కాలయాపన చేస్తున్నారు. మాకు ఏలాంటి షరతులు లేకుండ ఒకటి రెండు రోజుల్లో గ్రౌండింగ్ మొదలుపెట్టాలి లేని పక్షంలో వచ్చే ప్రజావాణి కార్యక్రమనికి నియోజకవర్గంలో ఉన్న 5000 మంది బాధితులం అంత వచ్చి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడానికి అందరం సిద్ధంగా ఉన్నాం.రానున్న రోజుల్లో స్టానికి సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి కావున ఎన్నికల కోడ్ వచ్చేలోపే దళితబంధు పూర్తిస్థాయిలో మంజూరు చేసే విదంగా ప్రభుత్వం చొరవ చూపాలి.లేదంటే గతంలో చేసిన కార్యక్రమలు మళ్ళీ పునవృతం అవుతాయాని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి హుజురాబాద్ ఇంచార్జి కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్,అకినపల్లి ఆకాష్,ఇనుగాల బిక్షపతి, రామంచ శ్రీకాంత్ కుమార్, కృపకర్,సౌజన్య,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## జై బాపు జై భీమ్ జై సమిధన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

- **కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్**
- **మాజీ దేవస్థాన చైర్మన్ కోటి**
- **మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి**

**జమ్మికుంట,ఏప్రిల్ 07 (ప్రజాక్షేత్రం):**జమ్మికుంట పట్టణంలోని ఏఐసీసీ,టీపీసీసీ అధ్యక్షుల పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ ఆదేశానుసారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సమిధన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో భాగంగా 17,18,19,20 వార్డులలో పాదయాత్ర చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వరంగల్ కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, కరీంనగర్ కార్పొరేటర్ అశోక్ రావు,పిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి,జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,మాజీ దేవస్థాన చైర్మన్ దేశిని కోటి,మాజీ కౌన్సిలర్స్ పొనగంటి మల్లయ్య,బొంగని వీరయ్య గౌడ్,దేశిని సదానందం,దిద్ది రాము, రావికంటి రాజు,శ్రీహరి, పిట్టల రమేష్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్,వార్డు అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
08.04.2025
మంగళవారం | హైదరాబాద్

# అధికార దుర్వినియోగానికి కారణమైన వైయస్ జగన్మోహన్ రెడ్డి ,వెల్లంపల్లి శ్రీనివాస్ పై విచారణ చేయాలి

- మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణకు తెలుగు శక్తి డిమాండ్
- విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఓఎస్డి కింజరపు ప్రభాకర్ కి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఫిర్యాదు

**విశాఖపట్నం,ఏప్రిల్ 7(ప్రజాక్షేత్రం):**కనక మహాలక్ష్మి దేవస్థానం లో ఋగ్వేద పండితుడిగా పనిచేస్తూ ఐదు సంవత్సరాల పాటు శారదా పీఠానికి వెళ్లిన ఉద్యోగి వీ.ఎస్.హనుమాన్ శర్మకు షోకాజ్ నోటీస్ జారీ అయిందని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు.దీనిని బట్టి శారదాపీఠం ఏ విధంగా అధికార దుర్వినియోగానికి పాల్పడిందో అవుతోందని ఆయన పేర్కొన్నారు.ఇది అంశంపై సమగ్రమైన విచారణ జరిపించాలని కోరుతూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ఓఎస్డి కింజరపు ప్రభాకర్ కు సోమవారం ఉదయం ఫిర్యాదు పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు శారదా పీఠం లో పనిచేసి దేవాదాయ శాఖ నుంచి తీసుకున్న జీతాన్ని తిరిగి చెల్లించాలని దేవాదాయ శాఖ ఆ నోటీసులో పేర్కొందన్నారు.37 లక్షల 71 వేల 671 రూపాయలను సదరు ఉద్యోగి దేవాదాయ శాఖకు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.దేవాదాయ శాఖ పరిధిలో లేని శారదా పీఠానికి హనుమాన్ శర్మను డిప్యూటేషన్ పై పంపించినప్పుడు ఆ విషయం అప్పటి శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం ఈవోకు తెలియదా అని రామ్ ప్రశ్నించారు. హనుమాన్ శర్మ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఐదేళ్ల వరకు అంటే..29 మే 2019 నుంచి 13 జూలై 2024 వరకు శారదా పీఠంలో డిప్యూటేషన్ ప్రాతిపదికన పనిచేశారన్నారు.రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం కొలువుతీరిన వెంటనే స్వరూపానంద సరస్వతి వైయస్ జగన్ కు అనధికార రాజ గురువుగా మారిపోయారన్నారు.ఈ క్రమంలోనే దేవాదాయ శాఖ కూడా స్వరూపానంద సరస్వతి చేతిలో కీలుబొమ్మగా మారిపోయిందన్నారు.వ్యవస్థ పరాయి చేతిలోకి వెళుతుంటే అప్పటి దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కళ్ళు మూసుకున్నారా? అని ప్రశ్నించారు.స్వరూపనంద తన 'సామ్రాజ్యాన్ని' మరింతగా విస్తరించాలనే కాంక్షతో 15 ఎకరాల భూమిని భీమిలి ప్రాంతంలో చౌకగా దక్కించుకున్నారన్నారు. చివరకు కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ భూమిని వెనక్కి తీసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. ఎలాంటి ఆధారాలు లేకపోయినా అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ను జైలులో అక్రమంగా నిర్బంధించారని.. మరి ఇప్పుడు అధికార దుర్వినియోగానికి కారణమై వెల్లంపల్లి శ్రీనివాస్ లేదా వైయస్ జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళతారా అని ప్రశ్నించారు.ఈ విషయంలో కుటుంబ ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపించి వాస్తవాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందన్నారు.కేవలం కనకమహాలక్ష్మి దేవాలయం ఉద్యోగి ఉదంతంఒకటి మాత్రమే తీసుకుంటే దాదాపు 38 లక్షల రూపాయలు ప్రజా ధనం వృధా అయిందని ఈ విధంగా ఎన్ని



వందల కోట్ల రూపాయలు వృధా అయిందో లెక్క తేలాల్సిన అవసరం ఉందన్నారు.మరోవైపు వైసీపీ హయాంలో శారదా పీఠానికి ప్రత్యేకంగా ఒక పోలీస్ పికెట్ కూడా ఏర్పాటు చేసిన విషయాన్ని కూడా బి.వి.రామ్ ప్రస్తావించారు.

# వర్కట్ పల్లి గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**వలిగొండ,ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో సీతారాములస్వామి కళ్యాణమంగా రంగ రంగ వైభవంగా జరిగాయి. వేద పండితుల నడుమ వందలాది మంది భక్తుల సమక్షంలో కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టు వస్త్రాలను తలంబ్రాలు స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంధమల్ల ముత్యాలు,ఆలయ కమిటీ సభ్యులు మీసాల యాదయ్య,గంధ మల్ల బాలయ్య ,వెంకటేష్ ,మీసాల రాజు,గంధమల దానయ్య, గూడూరు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అన్ని గ్రామ పంచాయతీలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

- కొనుగోలు కేంద్రాలలో అన్ని యంత్రాలు ఏర్పాట్లు చేయండి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశం



వనపర్తి ఏప్రిల్ 07( ప్రజాక్షేత్రం): వరికోతలు ప్రారంభమైన అన్ని గ్రామ పంచాయతీలు, హ్యాబిటేషన్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. వరి కోతలు ప్రారంభమైన అన్ని హ్యాబిటేషన్లలో కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, టర్పాలిన్ లు, గన్ని బ్యాగులు, ధాన్యం శుభ్రం చేసే మిషన్లు లేదా ఫ్యాన్ లు ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. కోపరేటివ్ అధికారి, డిఆర్డీఓ, వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారి కొనుగోలు కేంద్రాలను సందర్శించి కనీస సదుపాయాలు ఉన్నాయా లేవా చూసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో దాదాపు 462 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రణాళికలు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఆత్మకూరు, కొత్తకోట, అమరచింత, మదనపూర్ లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయన్నారు. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు కేటాయించే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లును తహసిల్దార్, సివిల్ సప్లై అధికారులు స్వయంగా సందర్శించి మిల్లు సామర్థ్యం, పని చేస్తుందా లేదా అన్ని సదుపాయాలు ఉన్నాయా, బ్యాంక్ డిపాజిట్ వంటి అన్ని చూశాక ధృవీకరణ అనంతరం మాత్రమే మిల్లుకు ధాన్యం కేటాయించాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరిగినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. యాసంగిలో వనపర్తి జిల్లాలో 148, 596 ఎకరాల్లో వరి సాగు చేయడం జరిగింది. ఇందుకు గాను 4.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేయడం జరిగింది. ఇందులో స్థానిక అవసరాలు, నేరుగా మిల్లులకు అమ్ముకోవడం వంటివి పోను దాదాపు 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలను రానున్నట్లు తెలిపారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేసి సరిగ్గా ఉన్న మిల్లులకు కేటాయింపు పోను మిగిలిన ధాన్యాన్ని గోదాముల్లో నిక్షిప్తం చేసే విధంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి విశ్వనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, పిడిడిఆర్డిఓ ఉమాదేవి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, కోపరేటివ్ అధికారి బి రాణి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాలుగవ మహాసభలను విజయవంతం చేయండి

- చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని లేబర్ అడ్డ దగ్గర కరపత్రం విడుదల
- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి

**చేవెళ్ల ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని లేబర్ అడ్డా దగ్గర ఈనెల 21, 22వ తేదీలలో శంషాబాద్ పట్టణ కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని సోమవారం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి హాజరై మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో నిర్మాణ రంగం చాలా కీలకమైనది అని ఈ రంగంలో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారని ఈ కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ నిర్వహించిన పోరాటాల ఫలితంగా 1996 లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును తీసుకురావడం జరిగిందని తెలిపారు రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాలుగా సంక్షేమ బోర్డుకు పాలకవర్గం లేకుండా కార్మిక శాఖ అధికారులతో చట్టాన్నికి విరుద్ధంగా నడుస్తుంది అని ప్రభుత్వం వెంటనే స్పందించి సంక్షేమ బోర్డుకు పాలకవర్గం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ రంగంలో పని చేసే లక్షణాలు మంది కార్మికుల్ని సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదు చేసి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ తో సహా అడ్డాల దగ్గర ఐదు రూపాయలకే భోజనం మొబైల్ టాయిలెట్స్ షెడ్డు లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈనెల 21వ తేదీన శంషాబాద్ పట్టణ కేంద్రంలో భారీ ప్రదర్శన,బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు భవన నిర్మాణ రంగ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం మండల పార్టీ కార్యదర్శి ఏం సత్తిరెడ్డి మండల అధ్యక్షుడు శివ ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల బి ఓ సి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీను రామచందర్ మరియు కార్మికులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణకై జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర

**కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ద కుమార్**

**ఇల్లంతకుంట,ఏప్రిల్ 07 (ప్రజాక్షేత్రం ):**ఇల్లంతకుంట గ్రామాల్లో ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రీయ పరిరక్షణ పాదయాత్ర హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు దిశా నిర్దేశంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ద కుమార్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండలంలోని వంతడుపుల,బూజనూరు, రాచపల్లి,మల్లన్నపల్లి గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ ఆశయాలను ఎంతో శ్రమించి రాజ్యాంగం రచించినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగింది.బిజెపి పార్టీ ప్రజలని తప్పుదోవ పట్టిస్తూ ప్రజలని కుల మత ప్రాంతాలుగా విడగొడుతూ కుల చిచ్చులకి ప్రజలని ఉసి గొలుపుతూ దేశాన్ని చిన్నాభిన్నం చేయడానికి మతోన్మాద విధానాన్ని అవలంబిస్తూ చేస్తున్నటువంటి వైఖరిని ఖండిస్తున్నాం అని తెలియజేస్తూ భారతదేశంలో ప్రతి ఒక్క పౌరునికి స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం ప్రజాస్వామ్యంగా జీవించడానికి రాజ్యాంగం మనకి హక్కులను కల్పిస్తుంది. దీన్ని జీర్ణించుకోలేని మతతత్వ పార్టీ అయినా బిజెపి పార్టీ రాజ్యాంగం సవరణ కుట్రతో రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు మళ్ళీ ప్రజలని వెట్టి చాకిరి చేసి బానిసలుగా చేయాలని ఆలోచిస్తూ పదేపదే మహనీయులని కించపరుస్తూ పార్లమెంట్ నిండు సభలో అమీత్షా అంబేద్కర్ అంటే మీకు ఏమొస్తుంది రామ్ అనుకుంటే కనీసం పుణ్యం అన్న వస్తుంది అని అంబేద్కర్ ను అవమానపరచడం బీజేపీ ఆంతర్యం ఏంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధిని పక్కన పెట్టి మతాలతో కులాలతో రాజకీయ ప్రయోజనం పొందుతూ ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తిగా బీజేపీ మారిందని ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఇలాంటి ఎన్నో దుశ్చర్యలు చేసిన బిజెపి పార్టీ బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, ప్రజల్ని చైతన్యం చేయడానికి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి,మాజీ ఎంపీటీసీ ఎక్కటి సంజీవరెడ్డి, కాకతీయ యూనివర్సిటీ నాయకులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది శివ కుమార్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత,కనుమల్ల సంపత్, పసునూటి అన్వేష్,గంధం రవి,గూడెపు ఓదెలు,కోడం శ్రీనివాస్,గురుకుంట్ల స్వామి, మానసాని రవి,గ్రామాల అధ్యక్షులు మ్యాదద తిరుపతి రెడ్డి,ఎడ్ల కిషనరెడ్డి, మూడెత్తుల మల్లేశం,ఆకుల రాము,నాయకులు సప్పి రవి, లాల్ మహ్మద్,మోత్కూరు గణేష్,మోత్కూరు రాజు, మద్దూరి రాజు,కంచర్ల రవీందర్,తాళ్లపెల్లి అనిల్, బెల్లపుఅయిలయ్య,మూడెత్తుల కుమార్,జితేందర్, చంద్రయ్య,మొగిలిపాక శ్రీనివాస్,బాబర్,నాగరాజు, కంచర్ల శివ,బండ మహేందర్, మూడెత్తుల రాములు, పెరుమాండ్ల రాజయ్య, రాజేందర్,జిల్లెల సందీప్,తోట రాజు,భోగం సాయి, సరిగొమ్ముల సాగర్, గుండారపు సాయి,బోయిని విష్ణు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# కెసిఆర్ వల్లే తెలంగాణకు స్వేచ్ఛ, స్వపరిపాలన సిద్ధించింది.

- ప్రజా సంక్షేమమే పరమావధిగా కెసిఆర్ పాలన సాగింది
- కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్సి
- ఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశం
- సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి



**వనపర్తి ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**కెసిఆర్ వల్లే తెలంగాణకు స్వేచ్ఛ స్వపరిపాలన సిద్ధించిందని, ప్రజా సంక్షేమమే పరమావధిగా కెసిఆర్ పాలన సాగిందని, కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసపుచ్చిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కెసిఆర్ నాయకత్వములో ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది. భారీగా తరలివచ్చిన కార్యకర్తలకు నిరంజన్ రెడ్డి దిశ నిర్దేశం చేస్తూ రజతోత్సవ సభను విజయవంతం చేయుటకు గ్రామ గ్రామాన సమావేశాలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించి కార్యకర్తలను ప్రజలను సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. 25ఏండ్ల బిఆర్ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించాలని కోరుకున్నారు. తెలంగాణ ఆస్తి కెసిఆర్ అని 14ఏండ్ల ఉద్యమ చరిత్ర,10ఏండ్ల అధికారంలో తెలంగాణ కెసిఆర్ నాయకత్వములో సుభిక్షంగా మారిందని కొంతమది కుట్రలు కుతంత్రాల వల్ల అధికారం కోల్పోయిన ప్రజలలో అభిమానం తగ్గలేదని అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని కెసిఆర్ విలువ బిఆర్ఎస్ పార్టీ అవసరం ప్రజలకు తెలిసివచ్చింది అని అన్నారు. 20 రోజులలో నాయకులు మండల, గ్రామ సమావేశాలు పార్టీ పతాక ఆవిష్కరణ చేసి సభ విజయవంతం చేయుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎల్లపుడు ప్రజల మధ్యన ఉండి వారి సమస్యలలో పాలుపంచుకోవాలని అటువంటి నాయకులకే పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రజతోత్సవ సభ విజయవంతంతో పాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు రైతు బంధు రైతు రుణ మాఫీ రైతు భరోస, మహిళలకు 2500, తులం బంగారం, నిరుద్యోగ భృతి వంటి అంశాలు ప్రజలకు వివరించాలని అన్నారు. రజతోత్సవ సభ విజయవంతంతో రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు వస్తాయని సకల జనులు బిఆర్ఎస్ వైపు చూస్తారని గౌరవ నిరంజన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, చంద్రశేఖర్ నాయక్, కురుమూర్తి యాదవ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారునికి సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు


**వలిగొండ,ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ పట్టణ కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభమనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు వల్లందాస్ రామకృష్ణ కి రూ.12 వేలు చెక్కుని వలిగొండ పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుంభం నారాయణరెడ్డి,వెంకట్ పాపిరెడ్డి,బత్తిని లింగయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసోల్ల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్

**చేవెళ్ల ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని సోమవారం నగరంలోని ఆయన నివాసంలో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతిభీమ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే తనకు సూచించినట్టు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి ఫలితం తప్పకుండా దక్కుతుందని ఎమ్మెల్యే ఆమెకు హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్తను చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరినీ పార్టీలో కలుపుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని, పార్టీ విజయడంకా మోగాలని ఎమ్మెల్యే కితాబు ఇచ్చారు.



# సీసీ రోడ్డు డ్రైనేజీ తీర్మానాలకు భూమి పూజ

- ఎమ్మెల్యే మెగా రెడ్డి చొరవతో నిధులు మంజూరు
- రూ, 46 లక్షలనిధుల తో పనులు ప్రారంభం

**వనపర్తి ఏప్రిల్ 07( ప్రజాక్షేత్రం):**వనపర్తి జిల్లా కేంద్రంలోని 27వ వార్డ్ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సహకారంతో స్థానిక 27వ వార్డ్ లో మాజీ కౌన్సిలర్ లక్ష్మిదేవి ఆద్వరంలో సాయినగర్ కాలని, సాగర్ కాలనిలలో టి ఎఫ్ ఐ డి సి నిధులతో సి.సి రోడ్లు నిర్మణ అభివృద్ధి పనులకు సోమవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఎంతోకాలంగా సాయి నగర్ కాలనీ సాగర్ కాలనీలో సిసి రోడ్లు లేక రోడ్లు గుంతల మయమై వార్డు ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు కలిగేది ఎమ్మెల్యే మెగా రెడ్డి సంప్రదించగా ఆయన చొరవతో రోడ్లు మంజూరై పనులు ప్రారంభించారు. దీంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డికి మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సతీష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, ఏ.ఈ మేఘనాథ్ గౌడ్, మాజీ కౌన్సిలర్స్ శరవంద, ఎల్ఐసి కృష్ణ,చీర్ల సత్యం, యువ నాయకులు వినోద్ గౌడ్, బంగారు రాజేష్, శివ గౌడ్ మరియు వార్డ్ ప్రజలు పాల్గోన్నరు.



# వర్గీకరణ వీరుడు -మందకృష్ణ మాదిగ గాథ

## సామాజిక న్యాయం కోసం సాగిన నిరంతర ఉద్యమ యాత్ర

ఒకే ఒక్కడు మానవత్వపు మండే గుండె చప్పుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ. ఈ పేరు వినగానే గుర్తుకొచ్చే అంశం వర్గీకరణ, ఈ వర్గీకరణ ఉద్యమం వాస్తవానికి వాటా కోసం కొట్లాట, ఇప్పటిది కాదు మందకృష్ణ మాదిగ పుట్టక ముందే 1932లోనే స్వయంగా అంబేద్కర్ ని రిజర్వేషన్లు పంపిణీ పై దాదర్లోమాతంగుల సభలో మా వాటా తెలుసుకోవాలని అడిగారు.

1969 లోని లోకూర్ కమిషన్ రిజర్వేషన్లు పంపిణీలో అసమానతలు ఉన్నాయని వాటిని సవరించి వర్గీకరించాలని నివేదించింది, అప్పటి నుండే కొనసాగుతుంది వర్గీకరణ పోరాటం, దీనికొక రూపం ఇచ్చింది మాత్రం ఎమ్మార్పీఎస్ ఉద్యమం.

ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) అనేది 1994లో ప్రకాశం జిల్లా ఈదుముడి అనే గ్రామంలో 20 మంది యువకులతో ప్రారంభమై 1997లోనే అప్పటి గవర్నర్ తీర్మానంతో మొదటిసారి వర్గీకరణ లక్ష్యాన్ని సాధించాం, అలా సాధించాక పలుకుబడి గల కొంతమంది సోదర స్వార్థపర శక్తుల కుట్రల వలన స్థితిగతులను అధ్యయనం చేయకుండ వర్గీకరించుడు ఏంది రద్దు చేయాలని ఒత్తిడి తెస్తే అది ఆరు నెలలు అమలు అయ్యి రద్దయింది. మళ్లీ పోరాటం కొనసాగిస్తే ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో 1999లో జస్టిస్ రామచంద్రారాజు కమిషన్ స్థితిగతులను అధ్యయనం చేసి వర్గీకరణకు అనుకూలంగా నివేదిక ఇచ్చింది.

రాష్ట్రపతి ఆమోదంతో 2000 నుండి 2004 వరకు 4 ఏళ్లు వర్గీకరణ అమలు అయింది దాని ద్వారా 22 వేల ఉద్యోగాలు, మాదిగలు, మాదిగ ఉపకులాలకు వచ్చాయి. ఇలా దండోరా రెండుసార్లు లక్ష్యాన్ని సాధించింది.

అలా జాతి అన్ని రంగాల్లో ముందుకెళ్తున్న తరుణంలో రాష్ట్రంలో అమలైతున్న వర్గీకరణ సాంకేతిక కారణాల సాకులతో రాష్ట్రాలు అవలు చేసుకునే హక్కు లేదని పార్లమెంటు లో బిల్లు పెట్టాలనే కారణంతో 2005 నవంబర్ 5న అమలైన వర్గీకరణ బిల్లును సుప్రీంకోర్టు రద్దు చేసింది.

రెండు సార్లు విజయం సాధించి, దాని ఫలితాలను జాతికి అందించి, శాశ్వత విజయం కోసం దాని సాధనకు మరల మలిదశ పోరాటం చేస్తూ నేడు అదే సుప్రీంకోర్టు 2024, ఆగస్టు 1న రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది . దీంతో తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ చేయడానికి పావులు కదిపారు. దీంట్లో భాగంగానే ఎస్సీ లో ఉన్న 59 కులాలను మూడు గ్రూపులుగా చేసి తెలంగాణలో అత్యంత వెనుకబడిన ఉపకులాలకు ఒక్క శాతంతో గ్రూప్ 1లో చేర్చి, మాదిగ, మాదిగ ఉపకులాలకు 9 శాతంతో గ్రూప్ 2లో, మాల, మాల ఉపకులాల వాళ్లకు 5 శాతంతో గ్రూప్3లో చేస్తూ ఎస్సీ వర్గీకరణ చట్టం చేశారు.

అలాగే ఆంధ్రాలో రెల్లి, ఇతర ఉపకులాలకు 1శాతంతో, గ్రూప్ఎలో మాదిగ, మాదిగ ఉపకులాలకు 6.5 శాతంతో గ్రూప్బి లో, మాల, మాల ఉపకులాలకు 7.5శాతంతో, గ్రూప్సిలో చేరుస్తూ చట్టం చేశారు. ఈ విజయం 30 ఏళ్లుగా సుదీర్ఘ ఉద్యమం చేసిన ఎమ్మార్పీఎస్ కు మాత్రమే సొంతం, మాదిగ అమరవీరులకు అంకితం ఇచ్చిన నిస్వార్థపరులు మందకృష్ణ మాదిగ.

రాజకీయ పదవులకు ఆశపడకుండా ఎమ్మెల్యే, ఎంపీలు అనే మూడు అక్షరాల కన్నా ఎస్సీలలో ఏబిసిడి అనే నాలుగు అక్షరాలు నాకు ముఖ్యమని, వేరే ఏ పదవి అయినా తన కాలిగోటితో సమానమని వదిలేసి, SC వర్గీకరణ సాధించి, నూరు తరాల జీవితాల్లో వెలుగులు నింపె సూర్యుడు,ఎస్సి వర్గీకరణ సాధకులు, సామాజిక ఉద్యమాల దిక్సూచి పద్మశ్రీ మంద కృష్ణ

**ఆత్మగౌరవ పోరాటం**


నాటి రోజుల్లో కులం పేరు చెప్పుకోవడానికి బాధపడుతూ భయపడుతూ సిగ్గుపడుతూ మేము దళితులమని హరిజలమని క్రైస్తవులమని చెప్పుకునే రోజుల నుండి నేను మాదిగను అని తలెత్తుకొని గర్వంగా చెప్పుకునే స్థితికి తెచ్చిన నాయకుడు గౌరవ మంద కృష్ణ మాదిగ అది దండోరా ఉద్యమంలో సాధ్యమైంది నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో అధిపతి కులాల చేతుల్లో వంచ వంచనకు గురైన మూడు అక్షరాల మాదిగ అనే పదానికి విలువను గుర్తింపును తేవడానికి రెడ్డి రెడ్డి అని గౌడ్గౌడ్ అని యాదవ్యాదవ్ అని తదితర వాటిని పెట్టుకోండి గర్వంగా ఫీల్ అవుతుంటే దోపిడీకి చేసే కులాలనే తమ కులాలను గర్వంగా గౌరవంగా భావించుకునే ఈ సమాజానికి ఎన్నో చేసిన పుట్టిన కా నుండి సచ్చే దాకా సేవ చేసే మనం ఎందులో తక్కువ కాదని మనం పుట్టిన కులానికి గౌరవాన్ని గుర్తింపును తీసుకురావాలని ప్రకటించి మందకృష్ణ పేరు చివరన మాదిగ అని పెట్టుకున్న తర్వాతే మాదిగ జాతి గౌరవం పెరిగింది.

ఆ మూడు అక్షరాల 'మాదిగ' అనే పదమే ఆత్మగౌరవం నినాదం అయ్యింది, జాతికి సమాజానికి అనుసరణ అనుసంధానంగా దండోరానే బ్రిడ్జి కట్టి మాదిగ జాతి ఔన్నత్యాన్ని పెంచింది. ఐక్యత లేక మొక్కలు చెక్కలుగా రాజకీయ గుంపులుగా గ్రూపులుగా మారిన మాదిగ సమూహాన్ని ఒక తాటి మీదికి తెచ్చింది నలుగురు నిలబడి ఒక విషయాన్ని నిర్భయంగా మాట్లాడలేని స్థితి నుండి లక్షలాది మందిని పోగు చేసి హక్కులకై నినదించే చైతన్యాన్ని అందించింది.

రాజకీయ పార్టీల కంటే దీటుగా సభలు పెట్టి జాతి ఉనికి నిలబెట్టింది జాతీయ ఐక్యతలకు చిరునంగా మారి ఆ జాతి అభ్యున్నతికి కొట్లాడుతుంది ఎమ్మార్పీఎస్.

**ఆరోగ్యశ్రీ ఆయువుపట్టు**

2004లో గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారి పిల్లల ప్రాణాలను కాపాడేందుకు తనకు ఎదురైన నసీమా అనే ముస్లిం చిన్నారి గుండె జబ్బు సమస్య పరిష్కారానికి ప్రయత్నాలు చేసింది, పరిష్కరించాల్సిన పాలక ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అప్పటి 23 జిల్లాలు తిరిగి 6000 మంది గుండె జబ్బులు పిల్లల్ని సమీకరించి వారితో హైదరాబాద్ ట్యాంక్ బండ్ పైన ఆందోళన చేస్తే నలగొండ జిల్లాకు చెందిన శోభన్ అనే అబ్బాయి ఆ ధర్నాలో చనిపోతే, ఆ శవంతో రాస్తారోకో చేస్తే ,రాత్రి వరకు రోడ్డు ఇవ్వకుండా పోరాటం చేస్తే బెదిరింపులు అనేక పరిణామాల అనంతరం ఉద్యమ ఒత్తిడికి తలొగ్గి ఆనాటి ముఖ్యమంత్రి ఆరోగ్య బీమా ఇచ్చాడు. అది కాస్త ఆరోగ్యశ్రీ పథకం అయ్యింది. చారిత్రత్మకమైన ఈ పథకం దండోరా వల్లే వచ్చింది ఇది నేను అనడం కాదు అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నిండు అసెంబ్లీలో తాను చనిపోవడానికి వారం రోజుల ముందు ఆరోగ్యశ్రీ ఎలా వచ్చిందో ఒప్పుకొని కృష్ణ మాదిగ పోరాటం ద్వారానే వచ్చిందని ప్రకటించారు. 2004లో వచ్చింది, నేడు ఎంతో మందికి ఉపయోగపడుతుంది.



**వికలాంగుల హక్కుల పోరాట సమితి(వి హెచ్ పి ఎస్)**

2007 చివరి నుండి 2008లో వికలాంగుల సమస్యలు పింఛన్ల పెంపుకై పోరాటం సభలు, ధర్నాలు ఆమరణ దీక్షల తధానంతరం, మొదటి విడత వైకల్య శాతం బట్టి 500, 600, 700 సాధించి రెండవ విడత 1500 కు నేడు 3016 రూపాయల వరకు పెరిగాయి అంటే ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే.

అలాగే 2012 చివరి మాసం నుండి 2013 వరకు వృద్ధులు వితంతుల సమస్యల కోసం పోరాటం 610 సభలు పెట్టి వారి పింఛన్ పెరగాలని డిమాండ్తో ఉప్పల్ మెట్రో మైదానంలో భారీ బహిరంగ సభ పెట్టి అన్ని పార్టీలను పిలిచి అల్టిమేట్ చేస్తేనే వారి పింఛన్లు పెరిగాయి. రెండు రాష్ట్రాల్లో ఆసరాపథకం వచ్చింది 2000 రూపాయల పింఛన్లు తీసుకుంటున్నారంటే అది ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే

**మహాజన సోషలిస్టు పార్టీ (ఎం ఎస్ పి)ఏర్పాటు**

నేడు రాజకీయ చైతన్యంతో జాతిని పీడిత వర్గాలను ముందుకు నడిపేందుకు మహాజన సోషలిస్టు పార్టీగా ముందుకు నడుస్తుంది. అయితే రాజకీయ స్పృహను ఏనాడు దండోరా కోల్పోలేదు. లక్ష్యసాధన కోసం అంబేద్కర్, కాన్షీరామ్ వలెనే మద్దతునిచ్చి లక్ష్య సాధనకు ఉద్యమించింది. స్వతంత్ర రాజకీయ అధికార పోరాటంతోనే భవిష్యత్తు మారుతుందని తన ఒంటిపై నల్ల కండువను మార్చకుండా మహనీయుల వారసత్వ ఉద్యమ రాజకీయ పోరాటంగా కొనసాగుతుంది. ఎక్కడ లొంగింది లేదు తగ్గింది లేదు. ప్రతి ఘట్టాన్ని నిశితంగా పరిశీలిస్తేనే తెలుస్తుంది. రాజకీయ పోరాటం ఎమ్మార్పీఎస్ కు కొత్తది కాదు జాతి సమస్య పరిష్కారం అనంతరమే ఆనాడు 1997లోనే మహాజన ఫ్రంట్ పెట్టి అన్ని కులాలను ఏకం చేసే ప్రయత్నం చేసింది అనగారిన కులాల్లో రాజకీయ స్పృహను కలుగజేస్తూ చైతన్యాన్ని అందించి రాజాధికారం ముందుకు నడిచింది ఎలక్షన్లలో పోటీ చేసింది. 2001లో పూర్తి స్థాయిలో ఊస తదితర దళిత బహుజన మేధావులతో మహాజన సంఘర్షణ సమితిని పెట్టి అన్ని వర్గాలను ఏకం చేసి ఐక్య ప్రజా ఉద్యమాలు నడిపింది.

ప్రజల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసింది ఎలక్షన్లో పోటీ చేసింది తన ప్రభావాన్ని చూపింది గెలుపు ఓటంలో సహజం కాబట్టి మోసం చేసి నులను ఓడగుట్టలనుకుంటే ఓడగొట్టింది. వర్గీకరణల లక్ష్యం కోసం ఏర్పడ్డ దండోరా మొదట ఏర్పాటు సమయంలో నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు నడిచింది.

వర్గీకరణకు ఆటంకం కలిగినప్పుడు ఏ లక్ష్యసాధన కోసం దండోరా ఏర్పడినదో దాని ఉద్యమ ప్రభావ లక్షపు స్ఫూర్తిని కోల్పోవద్దని భావిస్తూ ప్రతిఘటంలో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా జాతి భవిష్యత్తు కోసం పోరాడుతూనే ఉంది.

**మంద కృష్ణ అందరివాడు**

ఉమ్మడి ఉద్యమంలో బాధ్యత యువత పాత్రను పోషించింది, మాలల కోసం లక్ష్మీపేటలో రణం చేసింది గద్దర్ ఎన్కౌంటర్ను ఖండించింది, దేవయ్య మాల కోసం చంద్రబాబుతో యుద్ధం చేసింది గీతారెడ్డి శంకర్రావు లను అవమానం జరిగితే కొట్లాడింది, మాలల కోసం పోరాటం చేసింది మేం పాలివారమే కాని పగోళ్ళం కాదని చాటి చెప్పింది అందరి కోసం కొట్లాడుతూ సామాజిక బాధ్యతను విస్మరించకుండా ప్రతి క్షణం ప్రజల పక్షాన నిలిచింది కొట్లాడింది మంద కృష్ణ మాదిగ. ఉద్యమ సమయంలో అగ్రకుల ప్రజాప్రతినిధుల విషయంలో గౌరవ మర్యాదలు ఇచ్చి దళిత బలహీనవర్గాల ప్రతినిధులు పొన్నాల లక్ష్మయ్య కడియం శ్రీహరి లను పొన్నాల గాడు కడియాల గాడు అని దారుణ పదాలను పదజాలంతో విస్మరిస్తే బలహీన వర్గాల బిడ్డల కోసం కేసీఆర్ తోటి క్షమాపణ చెప్పించింది.

హరీష్ రావు ఢిల్లీలో సెక్రెటరీ ఉద్యోగిని చంద్రావు మాలపై దాడి చేస్తే దాడికి వ్యతిరేకంగా పోరాడింది. ఈ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల కోసం విప్లవ పొద్యమాలు, మానవ హక్కుల సంఘాలను మించి మాదిగ దండోరా మానవత్వంతో చేసిన పోరాటాలు ఎన్నో...

కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం 97 ఏళ్ల వయసుతో ఢిల్లీలో దీక్ష చేస్తే ఎవరు పట్టించుకోకపోతే ఆయనకు అండగా తెలంగాణ వ్యాప్తంగా దీక్షలు చేస్తూ పోరాటం చేసింది దొరల ఆధిపత్యాన్ని ముందే గ్రహించి తెలంగాణను దొరలు ఏలబోతుండ్రు ఓ అణగారిన వర్గాల ప్రజలారా జర జాగ్రత్త అంటూ అప్రమత్తం చేసింది. బడుగుల భాగస్వామ్యం తీర్చాలని డిమాండ్ చేసింది.

కేసీఆర్ బిడ్డను తెలంగాణ తల్లి అని నమ్మించి దొరసాన్ని రూపంలో పట్టుచీరలు నగలు కిరిటాలు పెట్టుకున్న బొమ్మను పెడుతూ ప్రచారం చేస్తుంటే, చాకలి ఐలమ్మే.., తెలంగాణ తల్లి అని ప్రకటించింది.

తల్లి తెలంగాణ పుస్తకం రాసి దొరల స్వభావాన్ని తెలంగాణ రాకంటే ముందే తేల్చి చెప్పింది ఆమె పోరాట రూపాన్ని ఊరూరా పెట్టించింది ఎమ్మార్పీఎస్.

మంచు విష్ణు దేనికైనా రెడీ సినిమాల్లో గ్రామాల్లో కించపరిచేలా కుట్రలు చేస్తే బ్రాహ్మణుల పక్షాన నిలబడి కొట్లాడింది గ్రామంలోకి క్షమాపణ చెప్పింది. అగ్రకుల పేర్లతో రెడ్డి వెలుమలే రాజ్యంలో వాటా పొందుతుంటే ఆ అగ్రకులాల్లో బ్రాహ్మణ వైశ్య కులాలు రాజకీయ అంటరాని కులాలుగా మిగిలిపోవాలా అంటూ ప్రశ్నించింది వారి పక్షాన కొట్లాడింది.

ఇప్పుడు ఇన్ని వర్గాలను ఏకం చేస్తూ రాజకీయ యుద్ధాన్ని కొనసాగిస్తుంది తెలంగాణ గడ్డమీద అనగారిన పేద వర్గాల ప్రతినిధిగా మహాజన సోషలిస్టు పార్టీ అన్ని వర్గాలను ఏకం చేస్తూ రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు కదులుతుంది.

**ఉద్యమంలో అసులు బాసిన అమరులు**

1997లో మీరా సాహెబ్, చిర్రా నాగేశ్వరరావు అమరులయ్యారు. 1997 సంవత్సరంలో అనంతపల్లి తాడిపత్రి కేంద్రంగా 13 రోజుల ఆమరణ దీక్ష ఐదు మందితో చేశారు ఇందులో తెల్లబండ్ల రవి, ప్రభాకర్ మరణించారు. 2009 ఫిబ్రవరి 28న గాంధీ భవన్ ఘటనలో సురేందర్ దామోదర్ మహేష్లు మరణించారు. మాదిగ మహిళా కమిటీ జాతీయ నాయకురాలు భారతి మాదిగ హైదరాబాద్ ఘటనలో మరణించారు. రాజేల్లన్న, యాదయ్య, వీరన్న పోతులయ్యలు ఈ ఉద్యమంలో అమరులయ్యారు. అనంతపూర్ జిల్లా మాడుగుల లో మీటింగ్లోనే పేదల ప్రకాష్ రావు అమరుడయ్యాడు. వీరందరి పాత్ర ఉద్యమంలో క్రియాశీలకమైన, వర్గీకరణ ఉద్యమం అందరికీ అంకితం.

**భాను ప్రసాద్ నాని**
**ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు**



### ఆకలి కేకల పోరాటం - రేషన్ కోట పెంపు

2013 చివరన రేషన్ కోట పెంచాలని పోరాటం ఒకరికి నెలకు 15 కిలోల బియ్యం ఇవ్వాలని హైదరాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి వరంగల్ కలెక్టరేట్ వరకు ఆకలికేకల పాదయాత్ర చేశాడు. పేదోడి ఆకలి కోసం బియ్యం కోటా కూడా పెంచాలనే ఆందోళనతో కలెక్టరేట్ ను ముట్టడిస్తేనే పలు డిమాండ్లతో పోరాటం ఉదృతంగా చేస్తే 4 కిలోల బియ్యం 6 కిలోలు పెంచేలా మందకృష్ణ మాదిగ పోరాటం చేశారు.

### ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు

2019 లోనే ప్రియాంక రెడ్డి అనే మహిళల ను అత్యాచారం చేసిన దుండగులను ఎన్కౌంటర్ చేస్తే, అణగారిన వర్గాల మహిళలపై ఇలాంటి ఘటనలు జరిగిన ప్రభుత్వం పక్షపాత ధోరణి అవలంబించింది. ప్రియాంక రెడ్డి కంటే ముందే టేకు లక్ష్మి, మానస యాదవులు అత్యాచారానికి గురై మరణిస్తే వారి కోసం న్యాయం కోసం పోరాటం నడిచింది. అనగారిన వర్గాల బిడ్డల మాన ప్రాణాల కోసం అగ్రకులాలకో న్యాయం అనగారిన వర్గాలకో న్యాయమా అంటూ మందకృష్ణ మాదిగ నినదించారు. నిక్కచ్చిగా నిలబడి అందరిని కలుపుకొని పోరాటం నడిపింది ఎమ్మార్పీఎస్. ఆ పోరాట కొనసాగింపుగానే ప్రతి జిల్లాలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని పోరాటం చేస్తే బిజెపికి వినతిపత్రం ఇచ్చి ఆందోళన చేస్తే ఎక్కడ లేని విధంగా తెలంగాణలో 33 జిల్లాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టులను సాధించింది దండోరా.

పారిశుధ్య కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

2020 సమయంలో కూడా కరోనా విస్తరించకుండా ఉండేందుకు తెలంగాణలో మద్యం బంద్ చేయాలని బాధ్యతయుతంగా పోరాటం చేసింది లష్కర్ కాలేయ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేస్తూ, ముందుకు నడిచింది. పారిశుధ్య కార్మికులు ఆశా కార్యకర్తల హక్కుల కోసం వారి సేవలను గుర్తిస్తూ వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పోరాటం చేసింది పారిశుధ్య కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని రణం చేసింది. అలాగే కెసిఆర్ కరోనా సమయంలో అసైన్డ్ భూములను నర్సరీలు రైతు వేదికలు స్మశాన వాటికల పేర్లతో గుంజుకుంటుంటే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ మొత్తం తిరుగుతూ వాటిని పరిరక్షించే ప్రయత్నం చేసింది దండోరా.

### తెలంగాణ ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ పాత్ర

2009 తెలంగాణ ఉద్యమ ఉవ్వెతున ఎగిసి పడటం సంబండ వర్గాలు తెలంగాణ అస్తిత్వ పోరాటంలో భాగమై నినదిస్తున్న తరుణంలో అందరి కంటే ముందుగా జనగామ వేదికగా తెలంగాణ పోరాటానికి మద్దతును ఇచ్చింది. ఎంఆర్పిఎస్ 2009లోనే తెలంగాణ పొలిటికల్ జేఏసీ ప్రొఫెసర్ జయశంకర్ సార్ అధ్యక్షతన మొదటి సమావేశం జరగక జయశంకర్ కి ఎడమవైపు కేసీఆర్ కుడివైపు మందకృష్ణ మాదిగ ఉన్నారు. అంటే తెలంగాణ పోరాటంలో దండోరా పాత్ర ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. 2009 నవంబర్ 29 నుండి డిసెంబర్ 9 వరకు కెసిఆర్ పోరాటానికి అండగా తెలంగాణ కోసం ఉద్యమించింది రంగదాంపల్లి మైదానంలో రణం చేసింది అన్ని ప్రాంతాలు తిరిగి కొట్లాడింది తెలంగాణ పోరాటానికి నైతిక బలాన్ని ఇచ్చింది రాష్ట్ర ఏర్పాటు ప్రకటన తధానంతరం కేసీఆర్ దీక్ష విరమించింది. స్వయంగా కృష్ణ మాదిగ ఎంత తోడ్పాటు ఉంటే దీక్ష విరమణకు వస్తున్న అప్పటి ముఖ్యమంత్రి రోశయ్యని కాదని కృష్ణ మాదిగ ప్రొఫెసర్ జయశంకర్ చేతుల మీదుగా దీక్ష విరమిస్తాడో ఆలోచించండి! రాష్ట్ర ప్రకటన తదనంతరం మరల ఉద్యమం వెన్నకి పోతే 2010,11లో విద్యార్థులను ఏకం చేసి ఉస్మానియా వేదికగా రణం చేయటం కేయూలో పోలికేకకై గర్జించడం జరిగింది. నాడు తెలంగాణ దాటి జై తెలంగాణ అనే దమ్ము ఎవరికీ లేకపోతే అన్ని ప్రాంతాల మద్దతును కూడగట్టెందుకు చిన్న రాష్ట్రాల ఏర్పాటు అంబేద్కర్ దృక్పథం కాబట్టి ప్రత్యేక రాష్ట్రం కావాలని తెలంగాణ సీమాంధ్ర రాయలసీమలో కృష్ణ మాదిగ నేతృత్వంలో దండోరే ఉద్యమం చేసింది. ఆ ఉద్యమ ఒత్తిడికి, సకలజనుల పోరాటానికి కేంద్రం తొలగింది అప్పుడు తెలంగాణకై సంపూర్ణ అధ్యయనానికి శ్రీకృష్ణ కమిషన్ వేస్తే రెండేళ్లు వర్గీకరణ పై కొట్లాడుతూనే పలు ప్రజా సమస్యలపై రణం చేసింది. ఎమ్మార్పీఎస్ ఉద్యమం 2013లో విమలక్కను విడిపించడం చెరుకు సుధాకర్ గౌడ్ కోసం కొట్లాడటం విద్యార్థులను ఏకం చేసి యుటి అంటే యుద్ధమేనని నినదించడం భౌగోళిక తెలంగాణ కాదు సామాజిక తెలంగాణ కావాలని మాట్లాడటం కొండ బాబూజీ కి అండగా ఉండటం చేశారు.

తెలంగాణ సాధనలో ఎమ్మార్పీఎస్ పోరాటాన్ని గురించి శ్రీకృష్ణ కమిటీ నివేదికలో ఏడవ అధ్యాయంలో ఇలా ఉంది దండోరా కార్యకర్తలు తెలంగాణ కోసం సీమాంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో కూడా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పోరాటం చేశారు జైలుకు వెళ్లారని, మూడు ప్రాంతాల్లో ఉన్న అన్ని సంఘాలు పార్టీలు ఇక్కడ తెలంగాణ, అక్కడ జై సమైక్యాంధ్ర అంటూ రెండు విధాలను అవలంబిస్తుంటే ఒక మాదిగలు మాత్రమే అక్కడ ఇక్కడ తెలంగాణ రావాలని కోరుకుంటున్నారని స్వయంగా శ్రీకృష్ణ కమిటీ వారి రిపోర్టులో రాసి ఎమ్మార్పీఎస్ పోరాటాన్ని ప్రస్తావించారు. ఇది రాష్ట్ర ఏర్పాటుకు సాక్ష్యమై నిలిచింది.

## ఆహార కల్తీలో రెండో స్థానంలో తెలంగాణ



**న్యూఢిల్లీ ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**కల్తీ కల్తీ ఏది తిన్నా కల్తీ. నేటి సమాజంలో బైట ఏది తిన్నా ఎప్పుడు ఏమవుతుందో ఎవరికి తెలియదు. బయట స్ట్రీట్ ఫుడ్ తిని ప్రాణాలు పోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ విషయం గురించి మనం అనుకోవడం కాదు.. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా సంచలన ప్రకటన చేసింది. ఆహార కల్తీ సంఘటనలలో దక్షిణ భారత రాష్ట్రాలలో తెలంగాణ రెండవ స్థానంలో ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పార్లమెంటుకు సమర్పించిన డేటా తెలిపింది. 2021 2024 మధ్య దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆహార నమూనా పరీక్షలో ఈ డేటా బయటకు వచ్చింది. గత నాలుగు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా సేకరించిన ఆహార నమూనాలలో సగటున 22 శాతం కల్తీ జరిగినట్లు తేలిందని నివేదిక పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాలలో, తమిళనాడు అగ్రస్థానంలో ఉండగా, దాని ఆహార నమూనాల పరీక్షలో 20 శాతం కల్తీ జరిగింది. తెలంగాణ 14 శాతం కల్తీ రేటుతో తరువాతి స్థానంలో ఉంది. అంటే రాష్ట్రంలో సేకరించి పరీక్షించిన ప్రతి 100 ఆహార నమూనాలలో 14 కల్తీ జరిగినట్లు తేలింది. కేరళ 13.11 శాతం కల్తీ రేటును నివేదించింది. ఇది దక్షిణాది రాష్ట్రాలలో మూడవ స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ 9 శాతం రేటుతో నాల్గవ స్థానంలో ఉంది. తరువాత కర్ణాటక 6.30 శాతంతో ఉంది. ఈ ఫలితాలు భారత రాష్ట్రాలలో నిర్వహించి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు సమర్పించిన ఆహార భద్రత తనిఖీలపై వివరణాత్మక డేటాలో భాగంగా ఉన్నాయి.

## నెన్నెల తహసీల్దార్ సస్పెండ్



**బెల్లంపల్లి ఏప్రిల్ 07 (ప్రజాక్షేత్రం):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల తహసీల్దార్ సబ్బ రమేష్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం సస్పెండ్ చేశారు. నెన్నెల మండలం చిన్న వెంకటాపూర్ గ్రామంలో ఒక పట్టా భూమిని పట్టాదారుకు తెలియకుండా ఆమె చనిపోయినట్లు సృష్టించి ఇతరులకు పట్టా చేయడంతో బాధిత పట్టాదారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో తహసీల్దార్ సబ్బ రమేష్ చేసిన అక్రమాలు వెలుగు చూశాయి. ఈ విషయంపై తహసీల్దార్ సబ్బ రమేష్ ను సస్పెండ్ చేస్తూ నాయబ్ తహసీల్దార్ ప్రకాష్ కు ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. అక్రమాలకు సహకరించిన ధరణి ఆపరేటర్ ఉదయ్ ను విధుల నుంచి తొలగించి కైలాష్ అనే ఆపరేటర్ ను నెన్నెల మండలానికి కేటాయించారు.

## కల్తీ కల్లు తాగి 15 మందికి సీరియస్

**నిజామాబాద్ ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో దారుణ ఘటన చోటు చేసుకుంది. కల్తీ కల్లు తాగిన 15 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యి ఆసుపత్రి పాలయ్యారు. కామారెడ్డి జిల్లాలోని నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామంలో అనేక మంది కల్తీ కల్లు తాగి అనారోగ్యం పాలయ్యారు. వీరిలో 15 మందికి సీరియస్ ఉండటంతో నిజామాబాద్ ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న వారిలో 4 పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలియజేశారు. గ్రామంలోని బాధితులంతా మతిస్థిమితం కోల్పోయినట్టు వింతగా ప్రవర్తిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న అధికారులు, పోలీసులు గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.



# ఆశీర్వదించి గెలిపించారు మీ ఇంటి పెద్ద కొడుకునై పని చేస్తా

- వనపర్తికి ఎన్నడు లేనంత నిధులు మంజూరు చేశారు సీఎం రేవంత్ రెడ్డి
- 985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటు
- ఏదుల రిజర్వాయర్ నుంచి నియోజకవర్గానికి లింకు కెనాల్ ఏర్పాటు
- త్వరలోనే నియోజకవర్గానికి మరో వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు
- పదివేల కోట్లతో నిరుద్యోగ యువతకు రుణ సదుపాయం
- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ లో వనపర్తి శాసనసభ్యులు తుడిమేగారెడ్డి

**వనపర్తి ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):** నన్ను ఆశీర్వదించి గెలిపించారు మీ రుణం తీర్చుకోవడానికి మీ ఇంటికి పెద్ద కొడుకునై పనిచేస్తానని వనపర్తి లో విద్యాభ్యాసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి ఎన్నడు లేనంతగా భారీ ఎత్తున నిధులు మంజూరు చేశాడని నియోజకవర్గ ప్రజలు ఆయనను ఎన్నడు మరువలేరని వనపర్తి శాసనసభ్యులు చూడు మెగా రెడ్డి అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 207 లబ్ధిదారుల కు రూ,2,07,24,012 కోట్ల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. అదేవిధంగా 791 మంది CMRF లబ్ధిదారుల కు రూ, 2,07,63000 విలువగల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లో త్వరలోనే రూ.985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. గత పాలకులు వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువగా చేశారని విమర్శించారు. సమవుజ్జి గురించి మాట్లాడేవారు అవినీతి లో కాకుండా అభివృద్ధిలో సమవుజ్జిగా ఉంటే ఎంతో బాగుండేదని ఎమ్మెల్యే సూచించారు. తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి నేటి వరకు 15 నెలల కాలంలో 1000 కోట్ల అభివృద్ధి పనులు చేశానని మరో 1000 కోట్ల అభివృద్ధి పనులకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని కొందరు నాయకులు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలను ప్రచారం చేస్తున్నారని అలాంటి వారి గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. నియోజకవర్గంలో నిర్మించిన ఏదుల రిజర్వాయర్ తో ఒక్క చుక్క నీరు కూడా నియోజకవర్గానికి రాదని అలాంటి ఏదుల రిజర్వాయర్ నుంచి లింకు కెనాల్ ఏర్పాటుచేసి వనపర్తి నియోజకవర్గం లోని పలు మండలాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. పదివేల కోట్ల రూపాయలతో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన కోసం రుణ సదుపాయం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో పలు మండలాలలో 30 పడకల ఆసుపత్రులు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయయాలకు సొంత భవనాలను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రతి నిరుపేద లు సైతం సంపన్నులు తినే భోజనాన్ని తినాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రతి ఒక్కరు రేషన్ షాపుల ద్వారా అందించే సన్నబియ్యాన్ని పొందాలని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. మహిళా అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుబడి ఉందని ఇందులో భాగంగానే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సంఘాల బలోపే తానికి సంఘాలను భాగస్వామ్యం చేస్తూ ఆర్టీసీ బస్సుల కొనుగోలు చేపట్టిందని ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే అన్నారు. త్వరలోనే మహిళల భాగస్వామ్యంతో 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బుల తో పాటు, మండలానికో అధునాతన పాఠశాలలను నిర్మించబోతున్నామని తెలిపారు . కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు ఆయా గ్రామాల నాయకులు, పార్టీ శ్రేణులు, పెద్దలు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం.. నిరుపేదలకు వరం

**జిల్లాలో 7 లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది**

**లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్, ఏప్రిల్ 07 (ప్రజాక్షేత్రం) :**

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశ పెట్టడం శుభపరిణామం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సన్న బియ్యం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు ఈ పథకం ప్రయోజనాలు తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా కొల్చారం మండలం రాంపూర్ లో విస్తృతంగా పర్యటించి సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గ రాజు కుటుంబ సభ్యులు సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం" అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపులకు గాను 07 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్ధవంతంగా అమలవుతుందని తెలిపారు. సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల రుచికరమైన భోజనం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా తీసుకుని దొడ్డు బియ్యం క్వాలిటీ బాగోలేక రీసైకిలింగ్ చేయడం, వేరే వారికి అమ్మడం జరిగేదని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటికీ చెక్ పెడుతూ సన్న బియ్యం కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చతుర్వేద టాలెంట్ స్కూల్ హవా

## ప్రిన్సిపాల్ జంగం శంకర్

**దౌల్తాబాద్, ఏప్రిల్07 (ప్రజాక్షేత్రం) :**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం202425 విద్యా సంవత్సరానికి గురుకులాల విద్యాలయాల్లో ఐదవ తరగతి లో చేరేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ వేసి పరీక్షలు నిర్వహించిన విషయం మనందరికీ తెలిసిందే రాష్ట్రవ్యాప్తంగా విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థుల ఫలితాలను ప్రభుత్వం గురువారం రాత్రి విడుదల చేయడం జరిగింది. అందులో భాగంగానే దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలోని చతుర్విధ టాలెంట్ స్కూల్ మంచి ఫలితాలను సాధించడం జరిగింది. పాఠశాల నుండి 11 విద్యార్థి విద్యార్థులు ఎంపిక అవడం జరిగిందని చతుర్వేద టాలెంట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జంగం శంకర్ స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మా పాఠశాల నుండి 11 విద్యార్థిని విద్యార్థులు విజయం సాధించారు. 1.అశ్విత, 2.శ్రీవిద్య మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాల (మొండి చింత దౌల్తాబాద్ ) సిద్దిపేట పట్టణంలోని ఎస్సాంపల్లి గురుకుల పాఠశాలకు 3.వైష్ణవి, 4.వేదశ్రీ,, 5.రేఖ, 06.శ్రావణి సికింద్రాబాద్, లింగరాజు పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల07. భవిష్,08. అభినయ్, 09.హర్షిత్ అల్వాల గురుకుల పాఠశాలకు 09.రాహుల్, 10.రోహిత్, విద్యార్థులు విజయం సాధించి మండలానికి ఆదర్శంగా నిలవడం సంతోషకరమైన వందనాలు విజయం మా పాఠశాలలో విద్యను బోధించిన అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు మా పాఠశాలలో గత 25 సంవత్సరాలు నుండి ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో చెరి మంచి ఫలితాలు తీయడం జరిగిందన్నారు కొంతమంది విద్యార్థులు విద్యార్థులు దేశ విదేశాల్లోస్థిర



# వడ్డేపల్లిలో రాములోరి కల్యాణం





మొక్కులు తీసుకున్న భక్తులు

**దౌల్తాబాద్, ఏప్రిల్07( ప్రజాక్షేత్రం) :**

శ్రీరామనవమి సందర్భంగా మండల పరిధిలోని రాయపోల్ మండల కేంద్రంతో పాటు వడ్డేపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి రాయపోల్ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో ప్రధాన వీధుల గుండా స్వామివారి ఊరేగింపుగా నిర్వహించారు. అనంతరం ఏడు గంటలకు సీతారామ కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. వడ్డే పల్లి గ్రామంలో ఉదయం గ్రామం ప్రధాన వీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. సాయంత్రం పోచమ్మ అమ్మవారికి గ్రామప్రజలందరూ బోనాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి వారి మొక్కులు చెల్లించుకుని అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కోనాపూర్ లో.....**

దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో ప్రజలు పొద్దంతా వ్యవసాయ పనులు ముగించుకొని సోమవారం రాత్రి సీతారాముల కళ్యాణం గ్రామస్తులు ఘనంగా నిర్వహించడం జరిగింది గత ఏడాది సీతారాములకు భక్తులు మొక్కిన మొక్కలను స్వామివారికి అర్పించడం జరిగింది గత ఏడాది కంటే ఈ ఏడాది దౌల్తాబాద్ రాయపోల్ మండలాలలో కొన్ని కొత్త గ్రామాల్లో కూడా సీతారాముల కల్యాణాన్ని ప్రారంభించడం జరిగింది భానుని ప్రభావం తీవ్రంగా ఉన్న సందర్భంగా రాత్రిపూట సీతారాముల కల్యాణాన్ని భక్తులు నిర్వహించారు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం యువత చైతన్యమై సీతారాముల కల్యాణాన్ని నిర్వహించడం సంతోషంగా జరిగింది.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాదించాలి

**మనోహరాబాద్, ఏప్రిల్ 7 ( ప్రజాక్షేత్రం ) :**

మనోహరాబాద్ మండల కేంద్రంలో పాశం స్వప్న ఏర్పాటు చేసిన కిరణా షాపును అడిషనల్ డీ ఆర్ డీఓ సరస్వతి ప్రారంభించడం జరిగింది. అడిషనల్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాలలోని పేద నిరుపేద సభ్యులందరూ కూడా గ్రామ సంఘం అప్పులు గాని శ్రీనిధి నుంచి అప్పులు గాని బ్యాంకులు ద్వారా తీసుకున్న రుణాలు గాని ఆదాయ మార్గంలో వారి యొక్క నైపుణ్యాలను బట్టి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని సూచించారు. జీవితంలో దీర్ఘాలికంగా ఆదాయం వచ్చే విధంగా ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని చెప్పారు. .ఈ కార్యక్రమంలో ఏపిఎం, సీసీలు గ్రామ సంఘం లీడర్లు విఓఏలు పాల్గొన్నారు.







# భారీ బడ్జెట్‌తో 'రామం'

టాలీవుడ్ లో డిఫరెంట్ సినిమాలతో పేరు తెచ్చుకున్న చిత్రాలయం స్టూడియోస్ అధినేత వేణు దోనేపూడి తాజాగా మరో భారీ బడ్జెట్ సినిమాను ప్రకటించారు. శ్రీరామ నవమి సందర్భంగా వైవిధ్యభరితమైన కథాంశంతో రాముడి పాత్ర స్ఫూర్తితో సినిమా తీస్తున్నట్టు ప్రకటించారు. దీనికి 'రామం' టైటిల్ ను ఫిక్స్ చేశారు. 'ది రైజ్ ఆఫ్ అకిరా' అనేది ట్యాగ్ లైన్. ఈ మూవీలో టాలీవుడ్ యంగ్ హీరో నటిస్తున్నారు. ఇప్పటి వరకు ఇండియన్ బిగ్ స్క్రీన్ మీద రాలేని కథాంశంతో పాటు సరికొత్తగా సినిమాను తీస్తున్నట్టు తెలిపారు. ఓ గొప్ప యోధుడికి సంబంధించిన కథాంశంతో ఈ సినిమాను తీస్తున్నామని స్పష్టం చేశారు.

పలువురు డైరెక్టర్ల వద్ద పనిచేసిన లోకమాన్యను ఈ మూవీతో డైరెక్టర్ గా పరిచయం చేయబోతున్నారు. ఈ మూవీని భారీ బడ్జెట్ తో తీస్తున్నట్టు వివరించారు. ఈ మూవీకి ఇంటర్నేషనల్ టెక్నీషియన్లు పనిచేస్తున్నట్టు ఆయన వివరించారు. భారతీయులకు అత్యంత పవిత్రమైన శ్రీరామనవమి రోజున 'రామం' మూవీ టైటిల్, మోషన్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. వేను దోనేపూడి మాట్లాడుతూ.. 'ధర్మం, న్యాయంవైపే నిలబడ్డ ఆ శ్రీరాముడి మూర్తి మత్వాన్ని ఆధారంగా చేసుకుని ఈ సినిమాను తీస్తున్నామని వివరించారు. రాముడి పాత్రను ఆధారంగా చేసుకుని నేటి జనరేషన్ కు తగ్గట్టు ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్టు తెలిపారు వేణు. త్వరలోనే షూటింగ్ ను స్టార్ట్ చేస్తామన్నారు. ఈ మూవీలో టాలీవుడ్ రైజింగ్ స్టార్ హీరోగా నటిస్తారని వివరించారు.


# డైరెక్టర్, నేను కొట్టుకున్నాం..

సినిమా అన్నాక నటీనటులు, టీమ్ మధ్య చిన్నాచితకా అభిప్రాయభేదాలు వస్తూ ఉంటాయి. ముందు కొట్టుకున్నా తర్వాత వాళ్లు కలిసిపోతారు. అలాంటిదే తమ సినిమాలో కూడా జరిగిందని యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ చెప్పాడు. అతడు ప్రస్తుతం 'జాక్' సినిమాతో ప్రేక్షకుల ముందు రావడానికి సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో ఈ సినిమా షూటింగ్ సమయంలో హీరో సిద్ధూ, డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ మధ్య పెద్ద గొడవ జరిగిందని ప్రచారం జరుగుతోంది. తాజాగా దీనిపై స్పందించిన సిద్ధూ.. అందులో అవాస్తవం ఏమీ లేదని, తమిద్దరి మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ వచ్చాయని చెప్పాడు. ఆ విషయంలోనే ఇద్దరికూ గొడవ కూడా జరిగిందని అన్నారు. "క్రియేటివ్ డిఫరెన్సెస్ తలెత్తిన మాట వాస్తవమే. మేము సినిమా కోసమే కొట్టుకున్నాం. తీవ్రంగా చర్చించుకున్నాం. సినిమా అన్నాక ఇలాంటివి సహజం. అంతేకానీ, మేము ఏమాత్రం వ్యక్తిగత కారణాల వల్ల తిట్టుకోలేదు. సోషల్‌మీడియాలో పెట్టే ఒక చిన్న పోస్ట్ విషయంలోనే స్నేహితుల మధ్య అభిప్రాయ భేదాలు వస్తుంటాయి. అలాంటిది రెండున్నర గంటల సినిమా చేస్తున్నప్పుడు ఇలాంటివి ఉండటంలో తప్పు లేదు" అని సిద్ధూ జొన్నలగడ్డ చెప్పారు.



# మాస్ ప్లానింగ్‌లో అఖిల్

టాలీవుడ్‌లో ఎప్పుడో ఎంట్రీ ఇచ్చి ఇప్పటికీ హిట్ కోసం ఎదురుచూపులు చూస్తున్న హీరో అంటే అఖిల్ అనే చెప్పాలి. వివిధ రకాల కథలతో ట్రై చేసిన మనోడి బ్యాడ్ లక్ ఏంటో కానీ హిట్ మాత్రం దొరకలేదు. అలాంటిది ఇప్పుడు అఖిల్ భారీ ప్లాన్ చేస్తున్నాడని తెలుస్తోంది. చివరగా అఖిల్ 'ఏజెంట్' తో ప్రేక్షకులను పలకరించగా, ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ పై ఎన్నో అంచనాలు పెట్టుకున్నప్పటికి బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్‌గా నిలిచింది. పడిన కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరు అయింది. దీంతో ఈసారి ఎలాగైనా సక్సెస్ సాధించాలని గట్టిగా ఫిక్స్ అయ్యాడు అఖిల్. రెండేళ్ల గ్యాప్ తీసుకుని ప్రజంట్ తన నెక్స్ట్ చిత్రాన్ని దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి డైరెక్షన్‌లో చేస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన యాక్షన్ షెడ్యూల్ శరవేగంగా జరుగుతుంది. శ్రీ లీల హీరోయిన్‌గా నటిస్తున్నా ఈ మూవీ.. రాయలసీమ బ్యాక్ డ్రాప్‌తో చిత్తూరు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కుతుందనే విషయం తెలిసింతే. అఖిల్ గెటప్, మాట కూడా పూర్తిగా చిత్తూరు యాసలో ఉండబోతుందట. అయితే ఈ ఏప్రిల్ 8న అఖిల్ పుట్టినరోజు. నార్మల్ గా బర్త్ డే రోజు హీరో హీరోయిన్ ల చిత్రాలకు సంబంధించిన అప్‌డేట్‌లు రివీల్ చేయడం ఆనావాయితిగా వస్తోంది. దీంతో అఖిల్ సినిమాకి సంబంధించిన అప్డేట్ వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు ఫ్యాన్స్. ఇక ఫ్యాన్స్ ఆశించినట్లుగానే అఖిల్ బర్త్ డే స్పెషల్ గా ఓ క్రేజీ అప్డేట్ రాబోతోంది. ఈ విషయాన్ని నిర్మాత నాగవంశీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా వెల్లడించారు. అంతే కాదు తాజా సమాచారం ప్రకారం అఖిల్ పై టైటిల్ సాంగ్‌ను షూట్ చేస్తారట. ఆ టైటిల్ సాంగ్ కోసం ప్రత్యేకంగా సెట్స్ కూడా వేస్తున్నారట. ఈ సాంగ్ లో అఖిల్ మాస్ స్టెప్స్ చాలా కొత్తగా ఉంటాయని టాలీవుడ్ టాక్.





# శ్రీలీలకు చేదు అనుభవం..

తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ స్థాయికి శ్రీలీల ఎదిగింది. ఆట్టు తెలుగులోనూ హిందీలో వరుస సినిమాలు చేస్తూ శ్రీలీల బిజీగా ఉంది. కానీ హీరోయిన్ శ్రీలీలకు ఓ చేదు ఘటన ఎదురైంది. ప్రస్తుతం శ్రీలీల బాలీవుడ్‌లో కార్తిక్ ఆర్యన్‌తో కలిసి ఒక సినిమా చేస్తుంది. ఇటీవలే ఈ సినిమా సిక్కిక్‌లో షూటింగ్ జరిగింది. అయితే ఈ షూటింగ్ ముగిసిన తరువాత శ్రీలీల హీరో కార్తిక్ ఆర్యన్‌తో కలిసి ఒక కార్యక్రమానికి వెళ్ళింది. అయితే జనాలు మధ్యలో కార్తీక్ ఆర్యన్, శ్రీలీల బౌన్సర్ల సహాయంతో నడుస్తుంటే, సడన్ గా శ్రీలీలను ఓ వ్యక్తి పట్టుకొని పక్కకు లాగేసాడు. ఆ సంఘటనకు శ్రీలీల షాక్ అయింది. ఆ విషయాన్ని గమనించిన బౌన్సర్లు వెంటనే శ్రీలీల పక్కకు తీసుకొచ్చారు.ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ వీడియో చుసిన శ్రీలీల అభిమానాలు అలా చేసిన వారిపై విమర్శలు చేస్తున్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.